
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :206 | ఖమ్మం | బుధవారం , సెప్టెంబర్ 11, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




# తెలంగాణలో 4 మెడికల్ కాలేజీలకు గ్రీన్‌సిగ్నల్

- పర్మిషన్లు ఇవ్వాలని ఎన్ఎంసీకి కేంద్రం ఆదేశం
- ఈ ఏడాది మొత్తం ఎనిమిది మెడికల్ కాలేజీల ఏర్పాటు
- ఒక్కో కాలేజీలో 50 సీట్ల చొప్పున అందుబాటులోకి..
- రాష్ట్రంలో 4,090కి పెరిగిన మొత్తం మెడికల్ సీట్లు

యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్య శాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తు చేసిన నాలుగు కాలేజీలకు పర్మిషన్ ఇవ్వాలని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)ను ఆదేశించింది. ఇదే విషయాన్ని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ మంగళవారం లేఖ పంపింది. ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, మొత్తం 200 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే ములుగు, నర్సంపేట్, గద్వాల్, నారాయణపేట్

వివరాలు 2లో..

# కేంద్రం పన్నుల్లో రాష్ట్రాల వాటా 50శాతానికి పెంచండి

**రుణాల రీస్ట్రక్చర్‌కు అవకాశమివ్వండి.. లేదంటే ఆర్థిక సాయమందించండి**

**కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల నిధుల వాటాను 50 శాతానికి పెంచండి**




- 16వ ఆర్థిక సంఘానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- భారీగా అప్పులు చేసిన గత బీఆర్ ఎస్ ప్రభుత్వం
- రూ. 6.85 లక్షల కోట్లకు పెరిగిన రుణ భారం
- బలమైన పునాదులు ఉన్నప్పటికీ ఆర్థికంగా సవాళ్లు
- తెలంగాణ యంగెస్ట్, ఫ్యూచర్ స్టేట్
- రుణ సమస్యకు పరిష్కారం చూపాలని వినతి

తెలంగాణపై అప్పుల భారం పెరిగిందని, ఆర్థికంగా సవాళ్లను ఎదుర్కొంటున్నదని 16వ ఆర్థిక సంఘానికి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర రుణాలను రీస్ట్రక్చర్ చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని, లేదంటే అదనంగా ఆర్థిక సాయమందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని కోరారు. మంగళవారం ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగరియా, సభ్యులతో సీఎం రేవంత్‌రెడ్డి,

వివరాలు 2లో..

## జీతాల కంటే అప్పుల వడ్డీలకే ఎక్కువ కడ్తున్నం


- జీతాలకు 5 వేల కోట్లయితే అంతకంటే ఎక్కువ బాకీలకే పోతున్నయ్ : డిప్యూటీ సీఎం భట్టి
- పదేండ్ల తర్వాత కట్టేలా కండిషన్స్‌తో గత సర్కారు భారీగా రుణాలు తెచ్చింది
- ఆ అప్పులు ఇప్పుడు మేం తీరుస్తున్నం
- కేంద్ర పథకాలు వినియోగించు కోవాలంటే కఠిన నిబంధనలు
- దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కామెంట్




వివరాలు 2లో..

# తూర్పు గోదావరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురి దుర్మరణం

**దేవరపల్లి మండలంలో బోల్తాపడిన జీడిపిక్కల లారీ ప్రమాదంలో బోల్తాపడిన మినీ లారీ**



ఉభయ గోదావరి జిల్లాలను అనుసంధానం చేసే రహదారి రక్తసిక్తమైంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మినీలారీ రూపంలో మృత్యువు ఏడుగురిని బలిగొంది. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

వివరాలు 2లో..

# ఆక్రమణల తొలగింపునకు అవసరమైతే కొత్త చట్టం

**పంట, ముగురు కాల్వలపై సమగ్ర సర్వే: మంత్రి నారాయణ**



విజయవాడకు వరద ముప్పు నివారించడానికి పంట, ముగురు కాల్వలపై సమగ్ర సర్వే నిర్వహించనున్నట్టు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సదరు ప్రతిపాదనలపై జలవనరుల అధికారులను సీఎం

వివరాలు 2లో..

# హైటెక్ సిటీ నాలాలపై హైడ్రా ఫోకస్

**పైలెట్ ప్రాజెక్టు కింద రెండు నాలాలపై సర్వే**

**వారం రోజుల్లో పూర్తి చేసే ఛాన్స్**




ఇప్పటికే చెరువుల ఎఫ్టీఎల్, బఫర్‌జోన్లలో ఆక్రమణను కూల్చేస్తున్న హైడ్రా ఇప్పుడు హైటెక్‌సిటీలోని నాలాలపై ఫోకస్ పెట్టింది. బాడాబాబులు చెరువులు ఆక్రమించి కట్టిన బిల్డింగులు పడగొట్టిన ఆ సంస్థ ఇప్పుడు పైలెట్ ప్రాజెక్టు కింద ఇక్కడి రెండు నాలాలను సర్వే చేసేందుకు ఎంపిక చేసుకున్నట్టు సమాచారం. ఈ సర్వే ద్వారా ఈ నాలాలపై ఆక్రమణలను

వివరాలు 2లో..



# బస్సే ఇల్లు.. కలెక్టరేటే సచివాలయం

- ఒక యజ్ఞంలా వరద బాధితులకు సహాయ కార్యక్రమాలు
- రాత్రింబవళ్లు సీఎం నిరంతర పర్యవేక్షణ
- మంత్రులు, అధికారుల్ని పరుగులు పెట్టించిన ముఖ్యమంత్రి
- పది రోజుల తర్వాత మళ్లీ ఇంటికి చంద్రబాబు

భారీ వర్షాలకు బుడమేరుకు గండ్లుపడి, విజయవాడలో పలు కాలనీలు నీటమునిగాయి. లక్షల్లో ప్రజలు నిరాశ్రయులయ్యారు. హుటాహుటిన స్పందించిన సీఎం చంద్రబాబు పదిరోజులుగా విజయవాడ కలెక్టరేట్‌నే సచివాలయంగా మార్చుకుని సహాయచర్యల్ని పర్యవేక్షించారు. కలెక్టరేట్ ఆవరణలో బస్సునే నివాసంగా చేసుకుని, అక్కడి నుంచే సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, మంత్రులు, అధికారుల్ని పరుగులు పెట్టిస్తూ, 74 ఏళ్ల వయసులోనూ రోజూ వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితులకు సత్వరసాయం అందేలా చేశారు. వరద ప్రాంతాల్లో పరిస్థితి కుదుటపడిందని, సహాయ కార్యక్రమాలు శరవేగంగా

వివరాలు 2లో..

# ప్రకాశం బ్యారేజిని కూల్చి లక్ష మందికి పైగా ప్రజలను చంపాలనేదే జగన్ లక్ష్యం

- ఇటీవల ప్రకాశం బ్యారేజి గేట్లను ఢీకొట్టిన బోట్లు
- గతంలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోవడానికి కారణమయ్యారన్న లోకేశ్
- ఇప్పుడు మరో కుట్ర పన్నారని వెల్లడి
- ప్లాన్ జగన్ ది... అమలు చేసింది తలశిల, నందిగం అని వివరణ



వివరాలు 2లో..

# ట్యాంక్ బండ్‌పై గణేష్ నిమజ్జనానికి హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

**హుస్సేన్ సాగర్‌లో గణేశ్ నిమజ్జనంపై హైకోర్టు కీలక ఆదేశాలు**




- సాగర్‌లో మట్టి, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలను నిమజ్జనం చేయవచ్చన్న హైకోర్టు
- పీవోపీ విగ్రహాలను మాత్రం తాత్కాలిక నీటి కుంటల్లో నిమజ్జనం చేయాలని ఆదేశాలు
- నిమజ్జనం విషయంలో 2021లో రూపొందించిన మార్గదర్శకాలనే పాటించాలని సూచన

వివరాలు 2లో..

# రాష్ట్రానికి సుస్తీ

**కిటకిటలాడుతున్న సర్కారు దవాఖానాలు**

**భారీగా పెరుగుతున్న ఓపీ**

**వైరల్ జ్వరాలు.. శ్వాస సమస్యలు... పెరుగుతున్న డయేరియా కేసులు**

**పలుచోట్ల డాక్టర్ల కొరత.. కొన్నిచోట్ల పడకలు సరిపోక ఇబ్బంది**

రాష్ట్రంలో కొన్ని రోజులుగా నెలకొన్న వాతావరణ పరిస్థితులకుతోడు భారీ వర్షాలతో ప్రజల అనారోగ్య సమస్యలు మరింత పెరగ్గా ప్రభుత్వ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. విష జ్వరాలు, డెంగీ, గన్యా, మలేరియాతోపాటు శ్వాస సమస్యలు, అతిసారం జనాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. చిన్న చిన్న పట్టణాల్లోని



వివరాలు 2లో..

# ఫ్యూచర్ ప్లానింగ్ బాగుంది




- పట్టణాభివృద్ధిపై ప్రభుత్వం ఫోకస్ పెట్టడం ఇంప్రెస్ చేసింది
- 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అర్వింద్ పనగరియా ప్రశంస
- జీడీపీలో తెలంగాణ వాటా గణనీయంగా ఉంది
- సెస్, సర్‌చార్జీల్లో రాష్ట్రాలకు వాటాపై మేం సిఫార్సు చేయలేం
- ఆ వాటా రావాలంటే రాజ్యాంగంలో సవరణ చేయాలని వెల్లడి

రాష్ట్రాభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వ ఫ్యూచర్ ప్లానింగ్ తనను ఇంప్రెస్ చేసిందని 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అర్వింద్ పనగరియా అన్నారు. ఇప్పటి వరకు ఆరు రాష్ట్రాల్లో పర్యటిస్తే.. అంతటా రూరల్ ఏరియాల అభివృద్ధి పైనే ప్రస్తావించారని, తెలంగాణ ప్రభుత్వం అర్బన్ డెవలప్‌మెంట్ పైన కూడా మంచి విజన్‌తో ముందుకు వెళ్తున్నదని ఆయన తెలిపారు. ప్రజాభవన్‌లో మంగళవారం 16వ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయన్ ఝా, మనోజ్ పాండా, అన్నె జార్జ్ మాథ్యూ, సౌమ్యా కాంతిఘోష్ తో కలిసి అర్వింద్ పనగరియా మీడియాతో మాట్లాడారు.
ప్రతి రాష్ట్రం నుంచి ఆదాయ, వ్యయాలు, ఆర్థిక వనరులు, అభివృద్ధి పథకాలు తదితర అన్ని

వివరాలు 2లో..

# కేంద్రం పన్నుల్లో రాష్ట్రాల వాటా 50శాతానికి పెంచండి

- మొదటి పేజి తరువాయి
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణకు బలమైన పునాదులు ఉన్నప్పటికీ, అప్పుల కారణంగా ఆర్థికంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని చెప్పారు. "గత ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుంది. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి అప్పుల భారం రూ.6.85 లక్షల కోట్లకు పెరిగింది. ఇందులో బడ్జెట్, బడ్జెటేతర రుణాలు ఉన్నాయి. రాష్ట్ర ఆదాయంలో అధిక శాతం రుణాల చెల్లింపులకే పోతున్నది. రుణాలు, వడ్డీల చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించుకునేందుకు తగిన సాయం, మద్దతు ఇవ్వాలి" అని కోరారు. దేశంలోనే తెలంగాణ యంగెస్ట్, ఫ్యూచర్ స్టేట్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తున్నదని చెప్పారు. "కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 50 శాతానికి పెంచాలి. ఇది అన్ని రాష్ట్రాల తరఫున చేస్తున్న డిమాండ్. దీన్ని నెరవేర్చితే దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని మోదీ పెట్టుకున్న లక్ష్య సాధనకు సంపూర్ణంగా సహకరిస్తాం. అలాగే మేం తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. తెలంగాణకు తగినంత సాయమందించండి. భారత్ ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తాం" అని తెలిపారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేసేందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులు ఉపయోగపడతాయని తాము నమ్ముతున్నామని పేర్కొన్నారు.

## జీతాల కంటే అప్పుల వడ్డీలకే ఎక్కువ కడ్తున్నం

- మొదటి పేజి తరువాయి
గత బీఆర్ఎస్ సర్కారు చేసిన అప్పుల కిస్తీలకే తాము ప్రతినెలా భారీగా చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రతినెలా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే జీతాలు మొత్తం రూ.5 వేల కోట్లు అయితే.. అప్పులకు కట్టే వడ్డీలు అంతకంటే ఎక్కువగా ఉంటున్నాయని తెలిపారు. రాష్ట్రానికి భారంగా మారిన రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘానికి చేసిన విజ్ఞప్తులను మంగళవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క మీడియాకు వెల్లడించారు. కేంద్ర పన్నుల నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆదాయం వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని విన్నవించినట్టు చెప్పారు.
కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని, దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలకు తగ్గట్టుగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వినియోగించుకునేలా స్వయం ప్రతిపత్తి కల్పించాలని ఆర్థిక సంఘాన్ని కోరినట్టు చెప్పారు. రాష్ట్రాల అవసరాలను కేంద్రం తప్పక పరిగణనలోకి తీసుకోవాలని, కొన్నాళ్లుగా కేంద్ర విధానాలు మూస ధోరణిలో ఉంటున్నాయని పేర్కొన్నారు. దేశమంతా ఒకే విధంగా ఉండేలా విధానాలు రూపొందిస్తున్నారని, ఒక్కో రాష్ట్రానికి ఒక్కోవిధమైన అవసరాలు ఉంటాయనేది పట్టించుకోవడం లేదని తెలిపారు. అన్ని రాష్ట్రాల అవసరాలపై ఢిల్లీలో కూర్చుని విధానాలు రూపొందిస్తున్నారని అన్నారు.

**అప్పుల కిస్తీలకే పైసలన్నీ అయిపోతున్నయ్**
ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ గత పాలకులు చేసిన విపరీత అప్పులతో ఆర్థికంగా కుదేలైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత బీఆర్ఎస్ సర్కారు పదేండ్ల తర్వాత కట్టేలా కండిషన్స్‌తో తెచ్చిన అప్పులను కట్టాల్సిన బాధ్యత తమపై పడిందన్నారు. ఆ అప్పులకు కిస్తీలు కట్టేందుకే పైసలన్నీ అయిపోతున్నాయని చెప్పారు. అందుకే రుణాలను కొంత రీస్ట్రక్చరింగ్ చేయాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు. ప్రస్తుత విధానం వల్ల తలసరి ఆదాయం బాగున్న రాష్ట్రాలకు తక్కువ నిధులు వస్తున్నాయని చెప్పారు.
తెలంగాణ తలసరి ఆదాయం బాగున్నందున భారీగా నిధులు కోల్పోవాల్సి వస్తున్నదని తెలిపారు. అన్ని రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో భిన్న పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్నాయని, చాలా తక్కువ మంది చేతిలో ఎక్కువ సంపద కేంద్రీకృతమై ఉన్నదని తెలిపారు. ఒకటి రెండు జిల్లాల్లో ప్రజల ఆదాయం, తలసరి ఆదాయం మెరుగ్గా ఉందని, కొన్ని జిల్లాల్లో ప్రజలకు ఉపాధి, ఆదాయం చాలా తక్కువగా ఉందని వివరించారు.

**16వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తులు**
అంతకుముందు డిప్యూటీ సీఎం భట్టి 16వ ఆర్థిక సంఘానికి పలు విజ్ఞప్తులు చేశారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆదర్శ కమిటీలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ఆదర్శ కమిటీ లో భాగస్వాములను చేశామని వివరించారు. గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఏటా రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు.
అక్షరాస్యతను పెంచేందుకు రూ.5 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం హెల్త్ ప్రొఫైల్ ను రూపొందిస్తున్నట్టు తెలిపారు. హెల్త్ కార్డులు డిజిటలైజేషన్ చేపడుతున్నట్టు చెప్పారు. రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, సంక్షేమ పథకాలకు ప్రత్యేక పథకాలు రూపొందిస్తున్నామని తెలిపారు.

## రాష్ట్రానికి సుస్తీ

- మొదటి పేజి తరువాయి
ప్రభుత్వ దవాఖానాల్లోనూ భారీగా ఓపీ నమోదవుతోంది. సాధారణంగా వచ్చేవారి కంటే ఎక్కువ మంది ఆసుపత్రులకు వస్తున్నారు. రానున్న రోజుల్లో కేసుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. జ్వరాలు, దగ్గు, జలుబు లక్షణాలతో వస్తున్నవారి సంఖ్య గత నాలుగు రోజుల్లో 20 శాతం పెరిగినట్లు పేర్కొంటున్నాయి. పిల్లల్లో డయేరియా కేసులు బాగా పెరుగుతున్నాయని.. అప్రమత్తం కావాలని వైద్యులు పేర్కొంటున్నారు. అత్యధిక కేసులు జ్వరాలకు సంబంధించినవే కావడం గమనార్హం. పలు చోట్ల పడకలతో పాటు వైద్యుల కొరత నెలకొంది.

## ఫ్యూచర్ ప్లానింగ్ బాగుంది

- మొదటి పేజి తరువాయి
అంశాలను తెలుసుకుంటున్నామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక బాగుందని మెచ్చుకున్నారు. "ప్రధానంగా మనదేశంలో గ్రామీణ అభివృద్ధికి రాష్ట్రాలు ఎక్కువగా ప్రణాళికల్లో ప్రయారిటీ ఇస్తాయి. కానీ తెలంగాణ భవిష్యత్ ప్రణాళికల్లో అర్బన్ (పట్టణ) ప్రాంతాల అభివృద్ధికి కూడా ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ప్రశంసనీయం. జీడీపీకి తెలంగాణ నుంచి అందుతున్న వాటా గణనీయంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు.
సర్‌చార్జీల్లో వాటా కావాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి కేంద్రం పన్నులు కాకుండా విడిగా వసూలుచేస్తున్న సెస్‌లు, సర్‌చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని సిఫార్సు చేసే అంశం తమ పరిధిలో లేదని అర్వింద్ పనగరియా స్పష్టం చేశారు. ఈ వాటా రావాలంటే ముందు రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుందని, అది జరగాలంటే కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కోరాలని సూచించారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటాను రాష్ట్ర జీఎస్‌డీపీని కూడా ప్రామాణికంగా తీసుకోవాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామని చెప్పారు. "కేంద్ర పన్నుల్లో 41 శాతం వాటాను రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది. కానీ, వాస్తవంగా 31 లేదా 32 శాతమే వస్తున్నదని రాష్ట్రాలు చెప్తున్నాయి. సెస్‌లు, సర్‌చార్జీల పేరుతో కేంద్రం వసూలు చేస్తున్న సొమ్ముతో కూడా లెక్కలు చూపి చివరికి 31 లేదా 32 శాతం వస్తున్నట్లు రాష్ట్రాలు వివరిస్తున్నాయి. కానీ, గతంలో ఆర్థిక సంఘం కేంద్రం పన్నుల్లో 41 శాతం రాష్ట్రాలకు ఇవ్వాలని సిఫార్సు చేసింది. ఆ పన్నులనే పరిగణనలోకి తీసుకుని చూస్తే ఇప్పుడు కూడా 41 శాతం వస్తున్నది. సెస్‌లు, సర్‌చార్జీల పేరుతో కేంద్రం వసూలు చేస్తున్న సొమ్ములో రాష్ట్రాలకు వాటా 41 శాతం ఇవ్వాలని గతంలో ఆర్థిక సంఘం చెప్పలేదు. ఇప్పుడు వాటిని కూడా కలిపి చూసి మొత్తం 31 లేదా 32 శాతమే వస్తున్నదంటున్న రాష్ట్రాల వాదనతో ఏకీభవించలేం. అప్పట్లో ఆర్థిక సంఘం చెప్పింది కేంద్ర పన్నుల్లో మాత్రమే 41 శాతం ఇవ్వాలని. సెస్‌లు, సర్‌చార్జీల పేరుతో వసూలు చేసే సొమ్ము కేంద్రానికి వెళ్లాలని రాజ్యాంగం చెప్తున్నది. దానిలో కూడా రాష్ట్రాలకు వాటా కావాలంటే రాజ్యాంగాన్ని సవరించాల్సి ఉంటది" అని ఆయన వివరించారు.

## తెలంగాణలో 4 మెడికల్ కాలేజీలకు గ్రీన్‌సిగ్నల్

- మొదటి పేజి తరువాయి
మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతి ఇచ్చింది. మొత్తం ఎనిమిది కాలేజీల్లో కలిపి 400 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో ప్రభుత్వ కాలేజీల్లోని మొత్తం సీట్ల సంఖ్య 4,090కి పెరిగాయి. హాస్పిటల్, కాలేజీ భవనాలు, అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమీ లేకుండానే కాలేజీల ఏర్పాటుకు గత ప్రభుత్వం జీవో జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్ల కోసం ఎన్ఎంసీకి దరఖాస్తు చేసింది. తర్వాత ఎన్ఎంసీ బృందం కాలేజీల పరిశీలనకు వచ్చింది. సరైన సౌలత్‌లు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. టీచింగ్ స్టాఫ్, సౌకర్యాలు లేకుండా అనుమతులివ్వలేమని తేల్చి చెప్పింది.

**రెగ్యులర్‌గా మానిటర్ చేసిన మంత్రి దామోదర**
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. కాలేజీల పర్మిషన్ల విషయాన్ని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అవసరమైన నిధులను కొత్త సర్కార్ కేటాయించింది. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా రెగ్యులర్‌గా మానిటర్ చేశారు. యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ కాలేజీలకు స్టాఫ్‌ను నియమించారు. ఇటీవల జరిగిన జనరల్ ట్రాన్స్‌ఫర్స్‌లలో తొలుత ఆ నాలుగు కాలేజీల్లోని ఖాళీలను నింపిన తర్వాతే మిగిలిన కాలేజీల్లోకి స్టాఫ్‌ను బదిలీ చేశారు. ప్రొఫెసర్ల కొరతను అధిగమించేందుకు ఎలిజిబిలిటీ ఉన్న వారికి ప్రమోషన్లు ఇచ్చారు. కాలేజీ, హాస్పిటల్‌లో ఉండాల్సిన ల్యాబోరేటరీ, డయాగ్నోస్టిక్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేసేందుకు నిధులు కేటాయించారు. ఇలా ఎన్ఎంసీ లేవనెత్తిన అన్ని లోపాలను సవరించి కేంద్ర ఆరోగ్యశాఖకు రెండో సారి అప్పీల్ చేశారు.

**ఢిల్లీ వెళ్లి మరీ విజ్ఞప్తి**
సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా ఆదేశాలతో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చోంగ్తూ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, ఇతర ఆఫీసర్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఆరోగ్య శాఖ, ఎన్ఎంసీ అధికారులను కలిశారు. కాలేజీల ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ఇంకేమైనా అవసరం ఉంటే అవి కూడా సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు.
దీంతో అన్ని కాలేజీలకు అనుమతులివ్వాలని కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ణయించింది. లెటర్ ఆఫ్ పర్మిషన్ జారీ చేయాలని ఎన్ఎంసీని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి, సకాలంలో నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కృతజ్ఞతలు తెలిపారు.

## బస్సే ఇల్లు.. కలెక్టరేటే సచివాలయం

- మొదటి పేజి తరువాయి
సాగుతున్నాయని నిర్ధారించుకున్నాక.. పదిరోజుల తర్వాత మంగళవారం రాత్రి మళ్లీ ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. సహాయచర్యల పర్యవేక్షణకు 32 డివిజన్లకు ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారిని, 179 సచివాలయాలకూ ఇన్‌ఛార్జులను నియమించి బాధితులకు అండగా నిలిచారు. బాధితులందరికీ పది రోజులు అల్పాహారం, రెండుపూటలా భోజనం, వాటర్ బాటిళ్లు, పాలప్యాకెట్లు, బిస్కట్లు పంపిణీ చేయించారు.

**భారీ వర్షాలతో అప్రమత్తం**
ఆగస్టు 30న ప్రారంభమైన భారీవర్షాలు, వరదలతో అప్రమత్తమైన సీఎం... అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, సహాయచర్యలపై ఆదేశాలు జారీచేశారు. సహాయ, పునరావాస చర్యల నిమిత్తం జిల్లాకు రూ.3 కోట్లు విడుదల చేయాలని ఆదేశించారు. విజయవాడను బుడమేరు ముంచెత్తడంతో... కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడి పవర్ బోట్లు, డ్రోన్లు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేవీ సిబ్బందిని రంగంలోకి దించి సహాయచర్యల్ని ముమ్మరం చేశారు. సీఎం చొరవతో... కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ వరద ప్రాంతాలను సందర్శించారు. కేంద్రబృందం కూడా పర్యటించి నష్టాన్ని పరిశీలించింది. రూ.6,880 కోట్లతో వరద నష్టాల ప్రాథమిక నివేదికను కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం పంపింది.

**హుటాహుటిన సహాయ కార్యక్రమాలు**
వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాలు, బిస్కట్లు, వాటర్ బాటిళ్లు, పాలు, మెడికల్ కిట్లు హుటాహుటిన సరఫరా చేశారు. ప్రతి కుటుంబానికీ నిత్యావసరాల కిట్ అందించారు. బాధితులకు చవగ్గా కూరగాయలు =అందించారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే ఆహారాన్ని ఎక్కడకు పంపించాలి, ఇంటింటికీ ఎలా సరఫరా చేయాలనే అంశాలన్నీ రియల్‌టైమ్‌లో ముఖ్యమంత్రి పర్యవేక్షించారు.

**బాధితులను ఆదుకునేందుకు చర్యలు**
వరద బాధిత ప్రాంతాల ప్రజలకు తక్షణ సాయం అందించడంతోపాటు, దీర్ఘకాలంలోనూ అండగా ఉండేలా సీఎం పలు చర్యలు చేపట్టారు. బ్యాంకర్లు, బీమా సంస్థలతో సమావేశం నిర్వహించారు. దెబ్బతిన్న వాహనాలకు బీమా క్లెయిమ్‌లు త్వరితగతిన చెల్లించాలని కోరారు. ప్రజలు చెల్లించాల్సిన ఈఎంఐలు వాయిదా వేయాలని బ్యాంకర్లను కోరారు. నష్టపోయిన ప్రతి ఇంటికీ వేగంగా పరిహారం అందించేందుకు... వరద నష్టం మదింపు, వివరాల సేకరణ ప్రక్రియను శరవేగంగా చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రకాశం బ్యారేజీని ఐదు పడవలు ఢీకొట్టడంతో కౌంటర్ వెయిట్‌లు విరిగాయి. వెంటనే బ్యారేజీ గేట్ల నిపుణుడు కన్నయ్యానాయుడిని రప్పించి, వారంలోనే వాటి ఏర్పాటు పూర్తిచేయించారు.

### ట్యాంక్ బండ్‌పై గణేష్ నిమజ్జనానికి

## హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో గణేశ్ నిమజ్జనాలపై తెలంగాణ హైకోర్టు స్పష్టతను ఇచ్చింది. సాగర్‌లో మట్టి, ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలను నిమజ్జనం చేయవచ్చని హైకోర్టు వెల్లడించింది. పీవోపీ (ప్లాస్టర్ ఆఫ్ పారిస్)తో తయారైన విగ్రహాలను మాత్రం జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన తాత్కాలిక లేదా కృత్రిమ నీటికుంటల్లో నిమజ్జనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. నిమజ్జనం విషయంలో 2021లో రూపొందించిన మార్గదర్శకాలనే పాటించాలని సూచించింది. హుస్సేన్ సాగర్‌లో గణేశ్ విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు ఆదేశాలను అమలు చేయడం లేదని దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. పిటిషనర్ కోర్టు ధిక్కార ఆధారాలు చూపలేకపోయారని తెలిపింది. నిమజ్జనం చివరి సమయంలో ధిక్కార పిటిషన్ సరికాదని హైకోర్టు పేర్కొంది. అలాగే, హైడ్రాను ప్రతివాదిగా చేర్చలేమని హైకోర్టు స్పష్టం చేసింది. గత ఆదేశాల సమయంలో హైడ్రా లేదని తెలిపింది. అలాంటప్పుడు ప్రతివాదిగా ఎలా చేర్చుతామని ప్రశ్నించింది. పీవోపీ విగ్రహాల తయారీపై నిషేధం విధించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రత్యేక ఆదేశాల కోసం అవసరమైతే పిటిషనర్ రిట్ దాఖలు చేయవచ్చునని సూచించింది.

## ప్రకాశం బ్యారేజిని కూల్చి లక్ష మందికి పైగా ప్రజలను చంపాలనేదే జగన్ లక్ష్యం

ప్రకాశం బ్యారేజి గేట్లను బోట్లు ఢీకొట్టిన ఘటన పూర్తిగా రాజకీయ రంగు పులుము కుంది. ఈ బోట్లను వైసీపీ వాళ్లే కుట్రపూరితంగా వదిలారని టీడీపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో, మంత్రి నారా లోకేశ్ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రకాశం బ్యారేజిని కూల్చి లక్ష మందికి పైగా ప్రజలను చంపాలనేది జగన్ లక్ష్యమని ఆరోపించారు. "గత ప్రభుత్వ హయాంలో సైకో జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యామ్ ను కొట్టుకుపోయేలా చేసి ప్రాణ నష్టానికి కారణమయ్యారు. 50 మందిని చంపేసి, ఐదు గ్రామాలను నామరూపాల్లేకుండా చేశారు. ఇప్పుడు ప్రకాశం బ్యారేజిని ఇనుప పడవలతో ఢీకొట్టి కూల్చాలన్ని కుట్ర చేశారు. విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాలను నామరూపాల్లేకుండా చేయాలన్న సైకో జగన్ కుట్ర బయటపడింది. ప్రజలను జలసమాధి చేయాలన్న కుట్రకు ప్లాన్ చేసింది సైకో జగన్ అయితే... ఆ ప్రణాళికను అమలు చేసింది తలశిల రఘురాం, నందిగం సురేశ్" అంటూ నారా లోకేశ్ వివరించారు. తమ కుట్రలు బయటపడకుండా... వరద ముంపునకు కారణం ప్రభుత్వమే అంటూ సైకో జగన్ ముఠా విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

## ఆక్రమణల తొలగింపునకు అవసరమైతే కొత్త చట్టం

- మొదటి పేజి తరువాయి
చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారని పేర్కొన్నారు. విజయవాడలోని కలెక్టరేట్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడం, కృష్ణానదికి రికార్డు స్థాయిలో వరద వచ్చిన నేపథ్యంలో మురుగు, పంట కాల్వల ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకుంటామని వివరించారు. కాల్వల మార్గాల్లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే కొత్త చట్టమైనా చేసేందుకు సిద్ధమన్నారు. నగరంలో 64 డివిజన్లు ఉండగా, 32 డివిజన్లలో నాలుగు నుంచి 10 అడుగుల వరకు వరద నీరు వచ్చినట్టు వివరించారు. నష్టం అంచనాపై ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బృందాలు వచ్చినప్పుడు ఎవరైనా ఇళ్ల వద్ద లేకపోయినా, తిరిగి వచ్చిన తర్వాత వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 7,500 మంది పారిశుద్ధ్య సిబ్బందితో పాటు నగరంలోని 3,000 మంది 24 గంటలూ పనులు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే 26 డివిజన్లలో నీటిని బయటకు పంపామని.. మిగిలిన ఆరు డివిజన్లలో బుధవారానికల్లా వరద నీరు పూర్తిగా తొలగిపోయేలా చేస్తామన్నారు.

## తూర్పు గోదావరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురి దుర్మరణం

- మొదటి పేజి తరువాయి
ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామం నుంచి జీడిపిక్కల లోడుతో తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తాడిమళ్లకు మినీలారీ బయలుదేరింది. ఆరిపాటిదిబ్బలు-చిన్నాయిగూడెం రహదారిలోని దేవరపల్లి మండలం చిలకావారిపాకలు సమీపంలో అదుపుతప్పి పంటబోదెలోకి వాహనం దూసుకువెళ్లి తిరగబడింది. ఆ సమయంలో వాహనంలో 9 మంది జట్టు సభ్యులు ఉండగా డ్రైవర్ తప్పించుకుని పరారయ్యాడు. వాహనం తిరగబడిన సమయంలో జీడిపిక్కల బస్తాల కింద చిక్కుకుని ఏడుగురు దుర్మరణం చెందారు. గాయపడిన వారిలో ఒకరిని ఘంటా మధు (తాడిమళ్ల)గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. డీఎస్పీ దేవకుమార్, ఎస్సైలు శ్రీహరిరావు, సుబ్రహ్మణ్యం ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

**ప్రమాదంలో మృతి చెందిన జట్టు కార్మికులు**
**మృతులు వీరే**
సమిశ్రగూడెం మండలం తాడిమళ్లకు చెందిన దేవాబత్తుల బూరయ్య (40), తమ్మిరెడ్డి సత్యనారాయణ (45), పి.చినముసలయ్య (35), కత్తవ కృష్ణ (40), కత్తవ సత్తిపండు (40), తాడి కృష్ణ (45), నిడదవోలు మండలం కాటకోటేశ్వరానికి చెందిన బొక్కా ప్రసాద్ ఈ ఘటనలో మృతి చెందారు.

## హైటెక్ సిటీ నాలాలపై హైడ్రా ఫోకస్

- మొదటి పేజి తరువాయి
గుర్తించి ప్రభుత్వానికి నివేదికను అందజేసే అవకాశం ఉంది. తర్వాత సర్కారు ఆదేశాల మేరకు వాటిని ఏం చేయాలన్నది నిర్ణయిస్తారు. ఈ సర్వేకు వారం పట్టే అవకాశమున్నట్టు తెలుస్తుండగా, ఇప్పటికే హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం సమావేశమైనట్లు తెలిసింది.

**వర్షాలు కురిసే టైంలో ఈజీ**
ఇటీవల హైటెక్‌సిటీ పరిధిలో కురిసిన వర్షాలకు కొన్ని కాలనీలు మునిగాయి. కొద్దిరోజుల్లో మరో రెండు తుఫాన్లు వచ్చే అవకాశం ఉంది. ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం కూడా ఉంది. దీంతో వానలు పడుతున్నప్పుడు హైటెక్‌సిటీ పరిధిలో ఉన్న ఆ రెండు నాలాల సమీపంలో ఉన్న ఏయే కాలనీలు మునుగుతున్నాయి? కారణాలేమిటి అనేది హైడ్రా తెలుసుకోనుంది. నీళ్లు నిండిన ప్రాంతాల్లో డ్రోన్లతో సర్వే చేసి ఆక్రమణలను గుర్తిస్తారు. తర్వాత కూల్చివేతలకు దిగబోతున్నారని తెలుస్తోంది.

**రాంనగర్ తరహాలోనే యాక్షన్ ఉంటుందా..?**
వారం క్రితం రాంనగర్ లోని ఓ నాలాపై బార్‌అండ్‌రెస్టారెంట్‌నిర్వహిస్తున్న రెండు ఫ్లోర్ల భవనాన్ని హైడ్రా కూల్చివేసింది. అయితే, ప్రస్తుతం హైడ్రా హైటెక్‌సిటీలోని రెండు నాలాలను పైలెట్‌ప్రాజెక్టు కింద సర్వే చేస్తుండడంతో ఇతర ప్రాంతాల్లో కూడా నాలాలపై దృష్టి పెడుతుందా అన్న చర్చ జరుగుతోంది. అయితే, రాంనగర్ లో కమర్షియల్‌అవసరాల కోసం ఏర్పాటు చేసిన బార్‌అండ్‌రెస్టారెంట్‌ను కూల్చివేశారని, పేదలు కట్టుకుని ఉంటున్న ఇండ్ల జోలికి రాకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, ఎక్కడైనా నాలాలు ఉప్పొంగడం వల్ల ఎవరికైనా ప్రాణనష్టం జరుగుతుందని భావిస్తే వారితో మాట్లాడి వారికి ఇష్టమైతే ప్రత్యామ్నాయం చూపించే అవకాశం ఉందని అంటున్నారు.

**కనుమరుగైన నాలాలు**
గ్రేటర్ పరిధిలో వెయ్యి కిలో మీటర్ల మేర వర్షపు నీటి కాల్వలుండగా..మేజర్ నాలాలు 398 కిలోమీటర్లు, పైపులైన్ డ్రైన్లు, చిన్న సైజు నాలాలు 600 కిలోమీటర్ల వరకు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో నాలాలు పూర్తిగా కనుమరుగయ్యాయి. ప్రస్తుతం ఉన్న నాలాలు చాలా ఏండ్ల కిందట నిర్మించినవి. రోజురోజుకు జనాభా పెరుగుతుండటంతో నాలాల్లోకి వస్తున్న వరద కూడా పెరిగిపోతోంది. మరో వైపు నాలాలు ఆక్రమిస్తుండడంతో వాటిని వెడల్పు చేసే అవకాశం లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలో వరద ప్రవాహం పెరిగి కాలనీలు నీటమునుగుతున్నాయి.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**చేగుంట సెప్టెంబర్ 11 (సీ కే న్యూస్ )**మెదక్ జిల్లా చేగుంట మండల్ కరీంనగర్ గ్రామనికి చెందిన రైతు చాకలి నాగులు తండ్రి ఎల్లయ్య తన వ్యవసాయ భూమి సర్వే నంబర్ 247 గల సవటకుంట దగ్గర ఉన్న పొలంలో ఎకరం. 10 గుంటల వరి మరియు 25 గుంటల పత్తి అకాల వర్షాలతో నీట మునిగిపోవడం జరిగింది అదే గ్రామానికి చెందిన మరొక రైతు చాకలి నర్సింలు తండ్రి కిష్టయ్య అతి సర్వే నెంబర్లు గల పొలంలో 1 08 గుంటలు వరి మరియు 18 గుంటలు పత్తి నీటిమునగడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు వారు మాట్లాడుతూ మాకు ఇక్కడే భూమి ఉండడంతో వ్యవసాయ మీదే ఆధారపుడుతూ ఉన్న మేము .అకాల వర్షలతో నష్ట పొయం అందుకు తక్షణమే వ్యవసాయ అధికారులు నీట మునిగిన పొలాలను పరిశీలించి ప్రభుత్వం. ఆదుకోవాలని. వారు కోరారు

# అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి!!!

- ఐ ఎఫ్ టి యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ డిమాండ్!!





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 10:**అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులను హమాలి మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మిక సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ ఎఫ్ టి యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆలేరు న్యూ డెమొక్రసీ కార్యాలయంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సమావేశం గడ్డం నాగరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కిమ్ వర్కర్ లకు కనీస వేతనం 26వేల రూపాయలను అమలు చేయాలని డిమాండ్ చేశారు దేశభక్తి పేరుతో ప్రభుత్వం ప్రభుత్వంగా సంస్థలను ఆస్తులను కార్పోరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కట్టబెడుతుందని విమర్శించారు వేలం పాటలు పెట్టి ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నారు మోటార్ హమాలి తదితర రంగాలకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రమాద నష్టపరిహారం 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు బీడీ కార్మికుల కనీస వేతన జీవో ఫైనల్ చేయాలని నెలకు 4000 పెన్షన్ అమలు చేయాలని కేజీబీవీ మోడల్ స్కూల్స్ లో పనిచేస్తున్న కార్మికులకు పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు నాలుగు లేబర్ కోడులను మూడు నేర చట్టాలను సవరణల రద్దు చేయాలని సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు కావున సెప్టెంబర్ 30న జరిగే ధర్నాను కార్మికులు జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు ప్రధాన కార్యదర్శి ధారాభాస్కర్ సహాయ కార్యదర్శి పంజాల మురళి ఉపాధ్యక్షులు కల్లెపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆనాడు చేగుంటలో చేకుంట ఈనాడు చేగుంట కబ్జాగా



**చేగుంట సెప్టెంబర్ 11 (సి కె న్యూస్ )**చేగుంట మండల కేంద్రంలో గల ఉన్న చేకుంటలను నమిలి మింగిన ఘనులు అధికారం అడ్డుపెట్టుకొని ఆక్రమణ ఒత్తిళ్లతో అధికారులు సైలెంట్ జిల్లాలో నాడు కుంటల కలసె యిక ప్రాంతమే నేడు పిలవబడుతున్న చేగుంట. గతంలో ఈ ప్రాంతాన్ని చేకుంటగా పిలిచేవారు. వాడుకంలో చేగుంటగా మారిపో యింది. చేగుంటలో కుమ్మరికుంట, మామిడి కుంట, సింగారికుంట, కాకుల కుంట, ఉల్లెన్ కుంట, గౌకుంట అనే ఆరు కుంటలు ఉన్నాయి. ఈ కుంటలు వర్షం పడినప్పుడు నిండితే వీటికింద గతంలో పంటలు పండించేవారు. గ్రామం మండలంగా మారిపోవడం,

జనాభా పెరిగిపోవడంతో ఆవాసాలు పెరిగిపోయాయి. అంతేగాకుండా జాతీయ రహదారిపై ఉండడంతో ఇక్కడి భూములకు రెక్కలొచ్చాయి. అయితే ఆరు కుంటల్లో ప్రస్తుతం రెండు కుంటలను అక్రమంగా కబ్జా చేశారు. జాతీయ రహదారి 44 కు అనుకుని ఉన్న కుమ్మరికుంట, సింగారికుం టలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు.
గుట్టు చప్పుడు కాకుండా కబ్జా .కుమ్మరికుంటలో వెలసిన కట్టడాలు
కబ్జా ల కారణంగా నీటమునిగిన ఎస్సీ కాలనీ
విస్తీర్ణం 6.28 ఎకరాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో 3.17 ఎకరాలు శిఖం భూమి ఉంది. అయితే ఈ కుంట లో గత

# జిల్లా కలెక్టరేట్లో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,**వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మరియు అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు, తదుపరి జిల్లా కలెక్టర్ వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర మన భావితరాల వారికి ప్రతీక అని ఆత్మగౌరవం వీరోచితంగా పోరాడిన వనిత తెలంగాణ ముద్దు బిడ్డ అని కులవృత్తిని ప్రోత్సహకరంగా సాగే సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యాక్రమంలో విద్యాచందన డి.ఆర్.డి.ఒ., కె. చంద్రశేఖర్, జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యా నిర్వహణాధికారి, సంజీవ రావు, మైనరి సంక్షేమాధికారి, రుక్మిణి పౌరసరఫరాల శాఖ, అర్జున్ మైనింగ్, గన్యా, పరిపాలనాధికారి, బి.సి. కమ్యూనిటి సంఘ నాయకులు ఇంద్రాల దుర్గయ్య, చిటికెన ముసలయ్య, అజిత్ కుమార్ ,ముదిగొండ రాంబాబు , సర్వేశ్ , ముదిగొండ కొటేశ్వర రావు , ఎన్. మధు , రాంబాయి, పి. శాంత, కొదుమురి సత్యనారాయణ , కురిమెళ్ళ శంకర్ , మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ కార్యాక్రమము ఇ. ఇందిర, కన్వీనర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నిర్వహించారు.

## తెలంగాణ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మెన్ గా నియమితులైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ఘనంగా సన్మానం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆర్థిక శుభాకాంక్షలు తెలియ జేసిన..
- కేశంపేట తాజా మాజీ తాజా జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**సి కే న్యూస్ : సెప్టెంబర్ 10** :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రభుత్వం నూతనంగా తెలంగాణ అసెంబ్లీ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మెన్ గా నియమితులైన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన, కేశంపేట మాజీ తాజా జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు శాలువాతో పూలమాల తో ఘనంగా సన్మానించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఓ.ఎస్.డి పారితోష్ పంకజ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్

**-గోదావరి వరదల పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**

**),సెప్టెంబర్ 10,**భద్రాచలంలో నిమజ్జన ఏర్పాట్లను ఆకస్మికంగా పరిశీలించిన ఓ.ఎస్.డి పారితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ పనులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భక్తుల కొరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గజాయిత గాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండటం వలన ప్రజలు కరకట్టవైపు రాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## విఘ్నాలు తొలగించే సిద్ధి వినాయకుడి ఆశీస్సులు అందరికి ఉండాలి.

**చేగుంట సెప్టెంబర్ 11 (సి కె న్యూస్)** మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్
తాజామాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులు.
టాటా కాపీ వెంచర్ లో ప్రత్యక్ష పూజలు
గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శు భాలను ప్రసాదించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దంపతులు అన్నారు, వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని సోమవారం రాత్రి టాటా కాపీ వెంచర్ లో తూప్రాన్ మున్సిపల్ పరిధిలో వినాయకుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ మండల ప్రజలు మరియు చందాయిపేట గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే గణపతి, విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలిగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ పూజా



కార్యక్రమంలో విగ్రహ కమిటీ నిర్వాహకులు,బుడ్డ భాగ్యరాజ్, దశరథ్,గడ్డమీది రాజుయాదవ్,మహేందర్,మల్లేష్ యాదవ్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్యాలు



**పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం, సెప్టెంబర్ 10 సి.కె న్యూస్ ప్రతినిధి**

గంగవరం సాయి గార్డెన్ సిటీలోఉన్న వినాయక స్వామి దేవస్థానం నందు, చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు ఆకట్టుకున్నాయి.

వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా, సాయి గార్డెన్ సిటీలో, సంప్రదాయబద్ధంగా రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా....మంగళవారం శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించారు. రంగులు చల్లుకోకుండా, టపాసులు కాల్చకుండా, బ్యాండ్ మేళాలు వాయించకుండా, డీజే శబ్దాలు లేకుండా, శాస్త్రీయ నృత్యాలతో భక్తి పాటలతో, ప్రవచనాలతో, పద్యపఠనాలతో సంప్రదాయబద్ధంగా వినాయక చవితి పండుగ నిర్వహిస్తుండడం పట్ల పలువురు అభినందించడమే కాకుండా, ఆదర్శంగా తీసుకుంటున్నారు. చిన్నారులకు నిర్వాహకులు గుణశేఖర్, ఆనందబాబు, శ్రీనివాసులు రెడ్డి, దేవకుమార్ , డాక్టర్ మాధవి, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాధం నాయుడు తదితరులు బహుమతులను అందించారు.

## భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి.

- గిరిజన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి.
- విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి.
- అన్ని పీ.హెచ్.సి లలో వైద్యులు ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- అన్ని గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టాలి.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,**గత వారం రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం ఏజెన్సీ లోని అనేక గ్రామాలలో విష జ్వరాలతోటి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తక్షణమే భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని, గిరిజన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, విష జ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం.బీ.నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, వరదలకు విష జ్వరాలతో ఇంటికో మనిషి మంచాన పడ్డారని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు విష జ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు. భద్రాచలం కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తో పాటు భద్రాచలం ఏజెన్సీలోని అన్ని పీ.హెచ్.సి లలో డాక్టర్లు ఉండేలా చూడాలని, అన్ని రకాల మందులు అందుబాటు లో ఉంచాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో విష జ్వరాలకు సంబంధించిన అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించాలని అన్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు అనేక గ్రామాలు వరద ముంపుకు గురవుతున్నాయని ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల ద్వారా ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, ఎన్ .నాగరాజు, యు జ్యోతి, కుంజా.శ్రీనివాస్ జీవనజ్యోతి ,సిహెచ్. మాధవరావు, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## భాగ్యనగర్ కాలనీ గణేష్ మండపంలో లలితా మరియు విష్ణు సహస్రనామం కార్యక్రమం

- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు అనంతరం అన్న ప్రసాద వితరణ



**సి కే న్యూస్ : సెప్టెంబర్ 10** :షాద్ నగర్ మున్సిపాలిటీ 18 వ వార్డు పరిధిలోని శ్రీ భాగ్యనగర్ కాలనీ గణేష్ మండపంలో లలితా సహస్రనామం విష్ణు సహస్రనామం తదితర పూజా కార్యక్రమాలలో మహిళలు పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు , అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగినది, అన్నదానానికి సహకరించిన కత్తి చంద్రశేఖర అప్ప,శశిధర్, భూయ్యంకర్ రాజు , ఆనంద్ గారికి శ్రీ భాగ్యనగర్ కాలనీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము

# భూమి కోసం - భుక్తి కోసం.

- వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర నారి చిట్యాల ఐలమ్మ.
- ఐలమ్మ స్ఫూర్తితో మహిళ పోరాటాలు సాగించాలి.
- ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి.
- ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మవర్ధంతి సభ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,**భద్రాచలం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. భద్రాచలం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభ ఐద్వా అధ్యక్షురాలు సున్నం గంగ అధ్యక్షతన జరిగిన ఈ సభలో చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతా లక్ష్మీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆడదంటే అబల కాదు ఆదిశక్తి అనీ నిరూపించారు. తన ఇంటికి ఆకలి అనిఎవరైనా వస్తే కడుపునిండా అన్నం పెట్టి మాతృత్వాన్ని చాటుకునేవారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకముగా బాంచన్ దోర నీ కాళ్లు మొక్కుతా అనే నీచ సంస్కృతికి ఎదురొడ్డి పోరాడిన వీరనారి మన చాకలి ఐలమ్మ.మన చాకలి ఐలమ్మ వెనుకబడిన కులాల మీద దొరసానులు దొర అని పిలవలేక పోతే ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు ఆనాడు చాకలి ఐలమ్మ ఎదురించి పోరాటం చేసిన వీరనారి చిట్యాల ఐలమ్మ .ప్రజలకు అన్యాయం జరుగుతుంది అని వెనకడు వెయ్యకుండా పోరాటాన్ని విస్తృతం చేసి 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి,భావితరాలకు ఆదర్శంగా నిలిచారు.మనం ఈరోజు చిట్యాల ఐలమ్మకు నివాళులు అర్పించటమే కాదు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మనమందరము మహిళా సమస్యలపై పోరాడాలని, పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ జి జీవన్ జ్యోతి ,జి రాధా ,ఎం సుబ్బలక్ష్మి ,మచ్చరమ్మ , వై పూర్ణిమ, గౌతమి ఏ జే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నీ కలిసిన భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,**భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మిగతా క్రీడా కారులతో తలపడి భారత దేశానికి బంగారు పతకం సాధించారు. వచ్చే అక్టోబర్ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున భారతదేశానికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను మరియు వీసా ఖర్చులకు గాను, రెండు లక్షల రూపాయల ను పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసి ఉంది. క్రితం మాల్టా దేశంలో అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనుటకు రెండు లక్షల 50 వేల రూపాయలు అవసరమవగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, ఎన్నో వ్యయ ప్రయాసలతో కూడి సమకూర్చి పంపించడం జరిగింది. ఈసారి సౌత్ ఆఫ్రికా లో జరిగే పోటీల కోసం అవసరమయ్యే రెండు లక్షల రూపాయలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి గారి కలిసి అభ్యర్థించి నివేదించటం జరిగింది.
ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్,కోశాధికారి మహంతి కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) మోడెం వంశీ ( ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## సదరం సమస్యలు పరిష్కరించాలని డి .ఆర్. డి. ఓ. కు వినతి





- ధరణికోట నర్సింహ
- వి. హెచ్.పి. ఎస్. జిల్లా అధ్యక్షులు

**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా సదరం క్యాంపు లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డికి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణీకోట నర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదరం నిరంతర ప్రక్రియ లో భాగంగా స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి చాలా మందికి సమాచారం (మెసేజ్) రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. అలాగే కాలం వ్యవధి పూర్తయిన బాధితులకు సదరం సర్టిఫికెట్ కొరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నుండి సమాచారాన్ని ఇచ్చి, సర్టిఫికెట్ అందించాలని ఆయన కోరారు.బోయిన్ పల్లి ఆసుపత్రి నుంచి పొందిన సర్టిఫికెట్ లను జిల్లా ఆస్పత్రిలో డాక్టర్లు నిరాకరించడంతో,మానసిక వికలాంగులు,విభిన్న తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, డాక్టర్లు వైఖరిని మార్చుకోవాలని ఆయన అన్నారు. వినికిడి సమస్యలు ఉన్న వారికి ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా పొందిన సర్టిఫికెట్లను అనుమతించరాదని, కేవలం కోఠి,మరియు బోయిన్ పల్లి ఆసుపత్రుల ద్వారా పొందిన సర్టిఫికెట్లను మాత్రమే అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు.సదరం క్యాంపు జరిగే జిల్లా ఆసుపత్రి వద్ద వికలాంగుల సౌకర్యార్థం వీల్ చైర్, బేంచీలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.డి. ఆర్. డి. ఓ కు వినతి పత్రం అందజేసిన వారిలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కె షబ్బీర్ అలీ,జిల్లా నాయకులు జాగిల్లాపురం అయిలయ్య, మచ్చ ఉపేందర్, అనంతుల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి.

చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,** జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్ తో పాటు పోలీస్ అధికారులు మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ సెప్టెంబరు 26,1895లో జన్మించి చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి అని తెలిపారు. వెనుకబడిన కులంలో జన్మించి కులవృత్తే జీవనాధారంగా జీవిస్తున్న చాకలి ఐలమ్మకి దళారుల తో ఎదురైన అవమానాలకు ఎదురొడ్డి వారిపై నిర్విరామ పోరాటం చేసి దొరల పాలనకు చరమగీతం పాడిన వీర మహిళ అని అన్నారు.ఆమె పోరాటంతో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని తెలిపారు. 10.09.1985లో మరణించిన ఐలమ్మ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమ సమాజ స్థాపన కోసం బాధ్యతగా తమ వంతు కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో డీసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,కార్యాలయ ఏవో జయరాజు మరియు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు లో కాంగ్రెస్ పార్టీ నేతల ముఖ్య సమావేశం

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మరియు కాంగ్రెస్ నాయకులు





**సి కే న్యూస్ :సెప్టెంబర్ 10:**షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరులో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మరియు ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కొత్తూరు మండల ఇన్చార్జి విశాల శ్రావణ్ రెడ్డి , కొత్తూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సుదర్శన్ గౌడ్ , దేవేందర్ , శ్రీనివాస్,ఆగిర్ రవికుమార్ గుప్తా , బాబర్ ఖాన్ , గోవర్ధన్ గౌడ్ , ప్రభాకర్, శేఖర్ రెడ్డి, నందిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా, కొత్తూరు మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

## దోస్తాన్ యూత్ గణేష్ మండల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అందం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**సి.కె న్యూస్:షాద్ నగర్** : షాద్ నగర్ మున్సిపాలిటీ రెండవ వార్డ్ పరిధిలోని ఠాగూర్ స్కూల్ దగ్గర దోస్తాన్ యూత్ గణేష్ మండల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు...

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శం

- ఎంఏ ఇక్బాల్ సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 10:**మంగళవారం రోజున చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ జమీందారులు జాగిర్దారులు దేశముఖ్ లకు వ్యతిరేకంగా వీర నారి చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాటానికి దిక్సూచిగా నిలిచిందని ఐలమ్మ చూపించిన తెగువ తెలంగాణ ప్రాంత ప్రజలలో రజాకార్లను నైజాం రాజ్యాన్ని కూల్చేంత స్ఫూర్తిని రగిలించిందని వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు.చాకలి ఐలమ్మ జీవిత విశేషాలు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా చేర్చడం వల్ల మన జాతి వారసత్వ సంపదను భవిష్యత్ తరాలకు అందించే విధంగా ఉంటుందని తెలంగాణ సాయుధ పోరాట యోధుల జీవిత విశేషాలను విద్యార్థులకు పాఠ్యాంశాలుగా చేర్చాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్ సిఐటియు నాయకులు మోరిగాడి రమేష్ వడ్డేమాన్ బాలరాజు రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేశం మోరిగాడి అశోక్ డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు వడ్డేమాను విప్లవ్ బోనగిరి గణేష్ కాసుల నరేష్ మాదాని నవీన్ ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు..

## సింగభూపాలెం చెవుకట్ట పటిష్టం చేసేందుకు కృషి జరుగుతోంది.

- గతపాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదకర స్థాయికి చేరిన చెరువుకట్ట.
- ఎలాంటి నష్టం జరగకుండా నీటిపారుదల శాఖ అధికారులు సత్వర చెర్యలు చేపట్టాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- సింగభూపాలెం చెరువు కట్టను సందర్శించిన సిపిఐ బృందం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,** సుజాతనగర్ మండల, పరిసర గ్రామాల రైతులకు ప్రధాన నీటివనరుగా ఉన్న సింగభూపాలెం చెరువు కట్టను పటిష్టం చేసి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని, ఇప్పటి వరకు జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించి రైతులకు న్యాయం చేస్తామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మండలంలోని సింగభూపాలెం చెరువు కట్ట, పరివాహక ప్రాంతాలు, వ్యవసాయ భూములను మంగళవారం సిపిఐ ప్రతినిధివరుండం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చెరువు పరివాహక రైతులు అధైర్య పడొద్దని సూచించారు. చెరువుకట్ట పరిస్థిని ముందస్తుగానే గుర్తించి ఇటీవల స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నీటి పారుదల శాఖా అధికారులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేయలని ఆదేశించినట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంవల్ల చెరువుకట్టకు ఇలాంటి దుస్థితి ఏర్పడిందని, రూ.26 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించి కుంగిపోతోందని, ఈ పనుల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జిల్లాతోపాటు నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్టు నీటి పారుదలకు కూనంనేని కృషి చేస్తున్నారని, అదేవిదంగా చెరువును పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అధివర్షాలవల్ల చెరువుకట్ట కృంగిపోయిందన్నారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని నీటిపారుదల అధికారులకు సూచించారు. మిర్చి వరి పత్తి కూరగాయలు ఉద్యానవన పంటలకు వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు వ్యవసాయ అధికారులు సర్వే చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర్లునాయకులు భాగం శేషభూషణం, తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, పొదిల శ్రీనివాసరావు, వీర్ల మల్లేష్ ఏఐటీయూసీ, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, మూడు గణేష్, భాగం కృష్ణ, దండు నాగేశ్వరరావు, గద్దం రాజేందర్, దండు సురేష్, ఆకుల వెంకన్న, శీలపోగు సురేష్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# యూట్యూబర్లు/సోషల్ మీడియా లేకపోయి ఉంటే నీ గెలుపు ఎక్కడ

- అధికారంలోకి రాగానే అన్ని మర్చిపోయావా రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి పై ఘాటుగా విమర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు
- షాద్ నగర్ ఎన్హెచ్ 44 హెూటల్ దగ్గర మాజీ మంత్రి హరీష్ రావు




**సీ కే న్యూస్** :జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి భార్య శ్వేత రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో టిఆర్ఎస్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి జడ్చర్ల వెళుతున్న తరుణంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎన్ హెచ్ 44 హైవే పైన టిఆర్ఎస్ ముఖ్య నాయకులు అయినటువంటి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మరియు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లతో కలిసి జడ్చర్ల బయలుదేరుతున్న సమయంలో హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ,,
రేవంత్ రెడ్డి యూట్యూబర్లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అధికారంలో రాకముందు ఈ యూట్యూబ్ ఛానల్ ని అడ్డం పెట్టుకొని అడ్డమైన వ్యాఖ్యలు చేసి అవాస్తవాలను వాస్తవాలు చేసింది నువ్వు కదా, ఇప్పుడు అవే యూట్యూబ్ ఛానల్ నీ అక్రమాలను, నీ మాట తప్పిన తీరును, నీ మోసలను ఎండ కట్టడానికి పనిచేస్తున్నాయని యూట్యూబ్ ఛానల్ లను తక్కువ చేసి మాట్లాడమన్నది చాలా విడ్డూరంగా ఉంది అన్నారు. రేవంత్ రెడ్డి తన అవసరమైతే ఒక తీరు అవసరమయ్యే ఒక ఇంకో తీరు అంటే ఒడ్డు దాటకముందు ఓడ మల్లన ఒడ్డు దాటక బోడ మల్లన్న తీరులో ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు.ఈ యూట్యూబ్ లను వాడుకొని గత ప్రభుత్వం మీద ఆరోపణలు చేసి, ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు చెప్పి అధికారంలోకి వచ్చింది నువ్వు కాదా, నీ బండారని బట్టబయలు చేసి నీ అవినీతిని బయట పెడుతుంటే తట్టుకోలేక పోతున్నావు. మీ అక్కసును యూటోబర్ల మీద చూపిస్తున్నావు బిడ్డ యూట్యూబర్లు తలుచుకుంటే గద్య దించడం పెద్ద విషయం ఏమి కాదు గుర్తుంచుకో అంటూ విమర్శించారు.

# జిల్లా మోకు దెబ్బ ఆధ్వర్యంలో ఆలేరు ఎస్సై కి ఘన సన్మానం..



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 10:**సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు నూతన ఎస్సై గా రజనీకర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా మోకు దెబ్బ అధ్యక్షుడు దూడల రమేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, మోకు దెబ్బ మండల అధ్యక్షుడు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్,నాయకులు నమిలే రాజయ్య గౌడ్,దూడల సాగర్ గౌడ్, కొంతం సిద్దార్థ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# యునాని వైద్యం విజయవంతం





**సీకే న్యూస్ ప్రతినిధి కొల్లాపూర్ :**
కొల్లాపూర్ పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ప్రభుత్వ యునాని వైద్యులు డాక్టర్ జ్యోత్స్న ,ఫార్మసిస్ట్ రాజేశ్వరి , చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో యునాని వైద్య శిబిరం మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు , ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ లో నేషనల్ ఆయుష్ మిషన్ తరపున జీరియాట్రిక్ - వయో వృద్ధులకు అన్ని రకాల ఆరోగ్య సమస్యలను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఇందులో 60 మందికి పైగా వృద్దులు పాల్గొని వైద్య సేవలు పొందారని నాగర్ కర్నూల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ తెలిపారు ఈ సందర్బంగా డాక్టర్స్ సురేష్ , జ్యోత్స్న లు మాట్లాడుతూ వృద్ధాప్యంలో వచ్చే అనేక రోగాలకు సాంప్రదాయ వైద్యంలో అత్యుత్తమ చికిత్సలు ఉన్నాయని వీటిని ప్రజలు అందరు వినియోగించుకోవాలని పట్టణ పరిధిలోని వృద్ధులకు ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వృద్దులు పాల్గొన్నారు

# మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాల అరికట్టాలి.

- మహిళా చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,**భద్రాచలం పి ఓ డబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ జనరల్ బాడీ సమావేశంలో పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కెచ్చేల కల్పన పాల్గొని మాట్లాడుతూ.
మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు పాల్పడుతున్న వారిలో నూటికి 99 శాతం మంది మద్యం గంజాయి మత్తులోనే చేస్తున్నారనేది నేర పరిశోధక శాఖ చెబుతుంది అయినా పాలకులు, మద్యాన్ని ఒక ఆదాయ వనరు గాని చూస్తున్నారు దీనితో వంటల మహిళల శాతం పెరుగుతున్నది అంటే చనిపోవడం విడిపోవడం కుటుంబ కలహాలు ఇలాగ అనేకంగా జరుగుతున్నాయి సంవత్సరాల్లో ఇచ్చినమవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అశాంతితో నిత్యం ఘర్షణలతో ప్రేమ రహితంతో సంసారాలు పాడైపోతున్నవి. 1860 నుండి ఇప్పటి వరకు ఎన్ని చట్టాలు చేసినా కాగితాలకే పరిమితం అయిపోతున్నాయి అని ఆమె అన్నారు. అదేవిధంగా గృహింస 498 చట్టం కూడా అమలు చేయడంలో వెనకబడి ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షురాలు వై సావిత్రి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులు ఫ్రీ బస్సుల పేరుతో పాడైపోయిన బస్సులను నడుపుతున్నారని బస్సులు తగ్గించి డీలక్సు సూపర్ లగ్జరీలు పెంచారని కొత్త బస్సులు కొనుగోలు చేయాలని. మారుమూల ప్రాంతాలకు కూడా బస్ సౌకర్యం కల్పించాలని అన్నారు. వైద్య సౌకర్యాల కల్పించాలని డెంగ్యూ చికెన్ గునియా తదితర వ్యాధుల్ని అరికట్టడానికి గ్రామీణ ప్రాంతాల్లో విద్య పాదపాదికన వైద్య బృందాలు పర్యటించాలని ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జనరల్ బాడీ సమావేశంలో పీ ఓ డబ్ల్యూ ప్రగతిశీల మహిళా సంఘం నూతన డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.
భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండ భవాని, డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి, ఉపాధ్యక్షులు. వెంకట నర్సమ్మ. సహాయ కార్యదర్శి. సిమిడి సుజాత . కోశాధికారి ఆర్ శారద. కమిటీ సభ్యులు. ఎస్.కె మైమదా పూజారి సామ్రాజ్యం కల్లూరి చంద్రమ్మ మరో ముగ్గురితో ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో దాసరి సాయి. మునిగేల శివ ప్రశాంత్ కొండ కౌశిక్. కుమారి. కోటేశ్వరమ్మ. చిన్న తల్లి. రేవతి. శాంతక్క. తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష ఔన్నత్యం కోసం..!





**– ఐటీడీఏ పీవో వినూత్న ఆలోచన తెలుగు భాష పై పలు పోటీలు నిర్వహణ..**
**– గిరి బిడ్డలకు సంస్కృతి సాంప్రదాయాలు తెలిపేల తెలుగు భాష గొప్పది, ఐటీడీఏ పీవో బి.రాహుల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,**
తెలుగు భాష ఔన్నత్యం మరింత చాటటానికి భద్రాచలం ఐటిడిఏ పిఓ వినూత్న తరహాలో ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాల విద్యాసంస్థల్లో బాల బాలికలకు తెలుగు భాష పై పలు పోటీలు నిర్వహించారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగులో కవితలు, శీర్షికలు, పద్యాలు, ఒక నిమిషం పాటు తెలుగులో మాట్లాడటం, ఏకపాత్రాభినయం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలబాలికలు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగుతనం ఉట్టిపడేలా సాగిన ఈ సాంస్కృతిక పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు రక్తి కట్టించాయి. అద్వితీయమైన ప్రదర్శనను గావించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులను అందజేశారు. ఐటీడీఏ చరిత్రలోనే తెలుగు భాషా పటుత్వం కోసం జరిగిన తొలి ప్రయత్నంగా దీన్ని చెప్పవచ్చు. పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ పోటీలకు విశేష స్పందన రాగా, తెలుగు భాష అభివృద్ధికి తన వంతు కృషిసల్పిన ఐటీడీఏ పీవో రాహుల్ ని పలువురు అభినందించారు.
తెలుగు భాష గొప్పది బి.రాహుల్, ఐటీడీఏ పీవో భద్రాచలం
దేశభాషలందు తెలుగు లెస్స అన్న తెలుగు కవుల మాటలు అక్షర సత్యం అని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ వ్యాఖ్యానించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగులో నిర్వహించిన వివిధ పోటీల నిర్వహణ సందర్భంగా జరిపిన సభలో పిఓ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాల బాలికలకు తెలుగు భాష సంస్కృతి, గొప్పతనాన్ని తెలియజేసే ఉద్దేశంతో మాతృభాషా దినోత్సవ సందర్భంగా ఇటువంటి పోటీలు జరపటం పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలుగులోకి తీసుకొచ్చినట్లు అవుతుందన్నారు. తెలుగు భాష పై పట్టుత్వం మరింత పెరుగుతుందన్నారు.
4,5 తరగతి చదువుతున్న పిల్లలు కవితలు, శీర్షికలు అనర్గళంగా చెప్పటానికి టీచర్లు తగు తర్ఫీది ఇవ్వాల ని సూచించారు. 8,9 తరగతుల పిల్లలకు చందస్సు తెలుసుకోవటానికి పద్యాలు, కవితలు వంటి పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు, కలలు ఎంత గొప్పవో కళ్ళకు కట్టినట్లు తేట తెల్లమైందన్నారు. భాషలో భావం ఉంటుందని, భాష పై పటుత్వం కోల్పోతున్న నేటి రోజుల్లో పిల్లలకు ఇటువంటి పోటీల నిర్వహణ ద్వారా తెలుగు భాషను కాపాడిన వాళ్ళం అవుతామని వ్యాఖ్యానించారు. ఇటువంటి పోటీలు నిర్వహిస్తే పిల్లల్లో మేధాశక్తి పెంపొందుతుందన్నారు తెలుగు భాష తియ్యనిది అని, దానిని స్పష్టంగా ఉచ్చరించినప్పుడు మన సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనం బయటపడుతుందని వెల్లడించారు.
అనంతరం ఏకపాత్రాభినయం లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు మొదటి బహుమతి 1500, రెండవ బహుమతి 1000, బహుమతి 500, క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 500, రెండవ బహుమతి 250, ఒక నిమిషం ప్రసంగంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 1000, రెండవ బహుమతి 500, కవితలు పద్యాలు లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 1000, రెండవ బహుమతి 500,తో పాటు ప్రోత్సాహక బహుమతులు వికాసం స్కూల్ విద్యార్థికి 1500, పడమటి నర్సాపురం విద్యార్థికి 500 రూపాయలు నగదు రూపంలో అందించారు.
ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ నాగార్జున రావు, ఏసీఎంఓ రమణయ్య, మరియు గురుకుల పాఠశాల ఆశ్రమ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ 44 పై లారీ ఢీకొట్టడంతో ఇద్దరు మృతి



**చేగుంట సెప్టెంబర్ 11 (సి కే న్యూస్)** చేగుంట మండల్ వడియారం బైపాస్ వద్ద సూరారం గ్రామానికి చెందిన దొంతి మల్లేశం తండ్రి భూదయ్య వయసు 37 సం కులం ఎస్సీ మాదిగ వృత్తి ప్రైవేట్ జాబ్ తన యొక్క బైక్ పై వారు.వారి తండ్రి అయిన దొంతి బూదయ్య వయసు 65 సంవత్సరాలు నెత్తి కూలి పని గారిని నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్ చూపించడానికి వెళ్లేటప్పుడు మార్గమధ్యలో రామంతపూర్ గ్రామ శివారులోని ఎన్ హెచ్ 44 రోడ్డు న్యూ శాంత వెంచర్ ముందు ఉదయం 11: 20 నిమిషాలకు వెనుకాల నుండి వెళ్లే ట్యాంకర్ లారీ గలదాని డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి టక్కరి ఇవ్వగా వారు ఇద్దరు రోడ్డు మీద పడిపోయి లారీ ముందు టైరు వారి ఇద్దరి పైనుండి వెళ్ళినందున బైక్ నడుపుతున్న మల్లేశం అక్కడికక్కడే చనిపోయినాడు అని బుదయ్యను చికిత్స గురించి తూప్రాన్ ప్రభుత్వ ఆస్పటల్ తరలించగా చనిపోయినాడు అని మల్లేశం భార్య మౌనిక ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినారు

# మతోన్మాద శక్తుల నుండి రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదం

- రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలి
- సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** భారతదేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, ఆ రాజ్యాంగమే దేశ సమఖ్యత సమగ్రతలను నిలబెడుతుందని ఆ రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు మంగళవారం కొల్లాపూర్ కె ఎల్ ఐ గెస్ట్ హౌజ్ లో రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు ఆ సంఘం మండల కార్యదర్శి బత్తిని రాజు అధ్యక్షత వహించగా ప్రధాన వక్తగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం మతం భాషా ప్రాంతం అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన తెలిపారు ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసనల్లోని బిజెపి ఆ రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని సామాజిక శక్తులు అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు .
చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందని చెప్పారు భారత రాజ్యాంగం భారతీయులందరికీ అర్థమయ్యే రోజు రావాలన్నారు కేవలం న్యాయ శాస్త్ర విద్యార్థులు న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం అర్థం కావడం ద్వారా దేశ ప్రజలందరూ మత చాందస మూఢవిశ్వాసాల మాటల జీవించాల్సి వస్తుందన్నారు మత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సామ్యవాద సోషలిస్టు భావాలను సంతరించుకుందని ఆయన పేర్కొన్నారు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించిన మేధావులైన దబెల్కర్ ఫన్సారే కల్బుర్గి గౌరీ లంకేష్ వంటి మేధావులను 10 ఏళ్ల కాలంలో సంగుపరివార శక్తులు పొట్టలు పెట్టుకున్నాయని తెలిపారు మతాన్ని దేవుని రాజకీయాలతో నిలితం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బిజెపి ఎంఐఎం పబ్బం గడుపుకుంటున్నాయని తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు దేశ సమైక్యత సమగ్రతల కోసం లౌకిక విలువల కోసం నేటి యువతరం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం ఫెడరలిజం సామాజిక న్యాయం లౌకికత్వం నాలుగు మూల స్తంభాలను కాపాడుకోవాలని అన్నారు చరిత్ర పాఠ్యాంశాలలో భగత్ సింగ్ అంబేద్కర్ వంటి మహనీయుల చరిత్రలను చెడిపేసే విధంగా ఎన్సీఈఆర్టీ నుంచి తొలగిస్తుందన్నారు ప్రస్తుత దేశానికి మతోన్మాద గండం పొంచి ఉందని రాజ్యసభ స్థానాలలో రిజర్వేషన్ల తో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు ఎస్సీలలో క్రిమిలేయర్ పెట్టాలనే వాదనను ఆయన తిప్పి కొట్టారు అట్టడుగు తరగతుల అభివృద్ధి ఉత్పత్తి శక్తుల శ్రమ సంస్కృతికి విద్యార్థి యువతరం కట్టుబడి ఉండాలని శ్రమను గౌరవించడమే దేశభక్తి అని ఆయన పిలుపునిచ్చారు అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ యొక్క ఉన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు
ఈ సెమినార్ లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు అంతటి కాశన్న పులిజాల పర్శరాములు డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి శివ వర్మ అవాజ్ జిల్లా నాయకులు ఎం డి సలీం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సురేందర్ కెవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ హనుమంతు కేవిపిఎస్ మండల నాయకులు సంజీవ్ రాజు సాయి శేషు శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# భావితరాలకు స్పూర్తి చాకలి ఐలమ్మ పోరాటం .





● చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి.

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శప్రాయురాలు చాకలి ఐలమ్మ అని,భావితరాలకు స్పూర్తి చాకలి ఐలమ్మ పోరాటం అని సత్తుపల్లి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.మంగళవారం నాడు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో గల బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ లు కలిసి గజమాలను వేసి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం, ఉద్యోగ సంఘాలు, తోపాటుగా ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, మైనార్టీ సంఘాలు, వివిధ ప్రజాసంఘాలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ వివక్ష, అణిచివేతకు వ్యతిరేకంగా స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం పోరాడి బహుజన కులాల కీర్తిని పతాక స్థాయికి చేర్చిన నిప్పు కనక చాకలి ఐలమ్మ అని వారు కొనియాడారు. గత బి .ఆర్. ఎస్ నాయకులు అనేకమంది చాకలి ఐలమ్మ యొక్క స్పూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని చెప్పి ఆమె యొక్క ఆశయాలను మర్చిపోయారని వారు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసమే పనిచేస్తుందని చాకలి ఐలమ్మ యొక్క ఆశయాలను ముందుకు తీసుకుపోతుందని వారు తెలియజేశారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరితగతిన కులగలను చేపట్టాలని తద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, సిపిఎం నాయకులు పాండురంగారావు తదితరులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ యొక్క పోరాటాలను, త్యాగాలను స్మరించుకున్నారు సిపిఎం నాయకులతో వచ్చిన కళామడలి అక్కడికి వచ్చినటువంటి నాయకులను ఆటపాటలతో అలరించారు అనంతరం సత్తుపల్లి పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ధోబి కానా లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పింగిలి సామెల్, మాల మహానాడు నాయకులు సుదర్శన్, రిటైర్ ఉద్యోగస్తుల సంఘం నాయకులు వైకుంఠ రావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెలు శ్రీనివాస్, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు వీరువాడ నాగభూషణం, రజక సంఘ నాయకులు బలుసుపాటి దను,టోపీ శ్రీను ఐ ఎన్ టీ యు సీ,నాయకులు బాలాజీ, తో పాటుగా వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

# రజక నాయకుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి ఈరోజు మండల అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో.

పట్టణ అధ్యక్షుల కమిటీ సభ్యుల సమక్షంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేశం బీసీ సంఘం సీనియర్ నాయకులు సాయిని యాదగిరి వలిగొండ మండలం ఉప సర్పంచ్ మైసోల్ల మత్స్యగిరి మాజీ .కందుల నరేష్ రేపాక ఉపసర్పంచ్ మాజీ .ఎర్ర మహేష్ ఎంఆర్పిఎస్ నాయకులు. భాస్కర్ బూడిద ప్రవీణ్ మహేష్ బాలరాజు వెంకటేష్ తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించినారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి( జేఏసీ )ఏర్పాటు...

● బుధవారం జరిగే కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమానికి కదలిరండి....
● జేఏసీ కన్వీనర్ మధుసూదన్ పిలుపు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయడానికి మాలలు సిద్ధంగా ఉండాలని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి( జేఏసీ) జిల్లా కమిటీ కన్వీనర్ సబ్బారపు మధుసూదన్ రావు, అన్నారు ఇటీవల ఎస్సీ వర్గీకరణ జరపాలంటూ రాష్ట్రాలకు అధికారాన్నిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో జిల్లా మాలల ఐక్య వేదికను ఏర్పాటు చేయడానికి జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఎస్సీ ఎస్టీ అంబేద్కర్ సంక్షేమ భవన్లో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ (జేఏసీ)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ సలహాదారులుగా, గిద్ద పరంజ్యోతిరావు, దాసరి నాగేశ్వరరావు, వాసు మల్ల సుందర్రావు, తోటమల్ల రమణమూర్తి, పల్లంటి రమేష్, కన్వీనర్ గా సబ్బారపు మధుసూదన్ రావు (చిన్ని) కో కన్వీనర్లుగా ఎడెల్లి గణపతి, కూరపాటి రవీందర్, తుంపెల్లి శివ, దారా చిరంజీవి,దాసరి శేఖర్, మహిళా కన్వీనర్ గామెరుగు అనసూర్య, మహిళా కో కన్వీనర్లుగానక్క సృజన, బోడా దివ్య, మందా లత, ముద్దమల్ల రోహిణి దేవి, జిల్లా కమిటీ సభ్యులుగా గుదిగొండ రామకృష్ణ, గుడివాడ రాము, కాల్వ రామారావు, జిల్లా రాజేష్, నామా నవీన్, చీర చిరంజీవి, గద్దం వెంకటేశ్వర్లు, మోయ సూర్యనారాయణ, చనగా రామచందర్, గాలి శ్రీకాంత్తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సబ్బారపు మధుసూదన్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో జరగనున్న దీక్షకు మాలలు వేలాది గా తరలిరావాలని పిలుపునిచ్చారు

# కంసల వీధి వినాయక మండలి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు



**పలమనేరు సెప్టెంబర్ 10 సి కె న్యూస్:** పలమనేరులోని కంసల వీధిలో వినాయక భక్తి మండలి వారిచే, ఆ వీధిలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద, నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

రామ రామ రఘురామ పాటకు భక్తి పారవశ్యంతో, కోలాటాలతో మైమరిచి నృత్యాలు చేసిన ఆ వీధికి చెందిన గృహిణులు. ఈ కోలాట నృత్యానికి మార్గదర్శనం చేసిన శైలజ అనే గృహిణిని ఈ సందర్భంగా శాలువతో సత్కరించి, మూడు రోజుల వ్యవధిలోనే ఇంత చక్కగా కోలాటం నృత్యం, నేర్పించినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పిల్లలకు నృత్య పోటీలు ఏర్పాటుచేసి బహుమతులు ఇవ్వడం జరిగింది .అమ్మాయి మహతి నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది

ఈ కార్యక్రమంలో ముజీబ్ వారి కుటుంబం చే, విచ్చేసిన వారందరికీ కేసరి మిఠాయి పంచిపెట్టి అందరిచే శభాష్ అనిపించుకున్నారు.

కార్యక్రమం ఆద్యంతం చూపరులను ఆకట్టుకున్నది.

# ఎర్రజెండా వీరవనిత చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు స్పూర్తి.



● సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 10,** దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నంతరం 39వ వర్ధంతి సభ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తి తో భావితరాలకు స్పూర్తిని అని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, అదేవిధంగా భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం చేశారు అని అన్నారు, నిజం నవాబుకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారు గుర్తు చేశారు, కౌలు భూమిలో తను పండించిన పంటను దేశముఖ్. రేపాక రామచంద్ర రెడ్డి తన అనుచరులతో పండించిన పంటను తరలించుకోవడానికి ప్రయత్నించగా వీర వనిత చాకలి ఐలమ్మ తిరుగుబాటు చేసి తరిమికొట్టింది అన్నారు, ఇదే వీర తెలంగాణ రైతాంగ పోరాటానికి నాంది పలికింది. బాంచన్ నీ కాళ్లు మొక్కుతా దొర అనే బతుకులను మార్చడానికి త్యాగం చేసిందన్నారు అలాంటి వీరవనిత స్పూర్తితో భవిష్యత్తు సమస్యలు పరిష్కారం కోసం అనేక ఉద్యమాల పోరాటాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు పూనెం కనకదుర్గ, మిడియం జయ, మడకం శ్రీరాములు, వర్స చిన్నారావు, సోడి శ్రీనివాసరావు, సుజాత, కాసు, సునంద ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ లో ఘనంగా చాకలి ఐలమ్మ 39వ,వర్ధంతి

● కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులు
● ఆధిపత్యాన్ని ఎదిరించిన ఐలమ్మ ధీరత్వం నేటి తరానికి స్పూర్తి
● కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి :టి స్కైలాబ్ బాబు



**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** భూస్వాముల ఆగడాలను ఎదురొడ్డి ప్రతిఘటించిన వీర వనిత తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ నేటి తరానికి స్పూర్తి ప్రదాత అని కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అన్నారు. మంగళవారం కొల్లాపూర్ లోని వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి సామాజిక ప్రజాసంఘాల నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ

తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం లో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రాణాలర్పించారని చెప్పారు. ఆ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అండతో చిట్యాల ఐలమ్మ తన భూమిని,పంటను కాపాడుకుందన్నారు. భూమి భుక్తి విముక్తి కోసం నిజాం రజాకార్ల కు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పిలుపుమేరకు ఐలమ్మ ఎర్ర జెండా చేతబట్టి పోరాడిందన్నారు. పాలకుర్తి గ్రామంలో చుట్టుపక్కల ప్రజలను చైతన్యపరిచి నైజం అరాచకాలను, తిప్పుకొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన వీరనారి చిట్యాల ఐలమ్మ ధీరత్వము నేటి తరానికి స్పూర్తిదాయకమని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులన్నారు. మతోన్మాద బీజేపీ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోరాటాన్ని హిందూ ముస్లిం పంచాయతీ లాగా మారుస్తుందన్నారు. చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక , సామాజిక వర్గ ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఐలమ్మ స్పూర్తితో ప్రజలనేకం చేసి పోరాటం చేయడమే వీరనారి ఐలమ్మకు ఘన నివాళి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, 6 గ్యారంటీలను అమలు చేయాలని,వృత్తిదారులకు సంక్షేమ పథకాల ద్వారా వ్యక్తిగత రుణాలు ప్రతి ఒక్కరికి 10 లక్షలు ఇవ్వాలని, అర్హులైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంతటి కాశన్న పులిజాల పరశురాములు ఆవాజ్ జిల్లా నాయకులు ఎం డి సలీం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సురేందర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ కెవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ హనుమంతు మండల కార్యదర్శి బత్తిని రాజు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే పీజీ రెండవ సెమిస్టర్ పరీక్ష వాయిదా



**కొల్లాపూర్ సెప్టెంబర్ 10 (సీకే న్యూస్):** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ లో జరుగుతున్న రెండవ సెమిస్టర్ పరీక్షలు కొల్లాపూర్ పీజీ సెంటర్ లో నేడు జరగవలసిన పరీక్ష నేడు రాష్ట్ర వ్యాప్తంగా "టీజీ సెట్" పరీక్ష ఉన్నందున యూనివర్సిటీ ఆదేశాల మేరకు వాయిదా వేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పొలోనియస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.బి.ఎ విద్యార్థులకు మాత్రం పరీక్ష యధావిధిగా జరుగుతుందని తెలిపారు.

# వరద భాదితులకు సహాయం చేసిన గ్రామస్తులు.

● సుమారు 150 మంది కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ.
● వరద భాదితులకు సహాయం చెయ్యటానికి పిలుపునిచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** మండల పరిధిలోని నారాయణపురం గ్రామం ఆధ్వర్యంలో మన ఖమ్మం కోసం మనం అంటూ ఖమ్మం వరద భాదితులకు సహాయం చేస్తూ సుమారు 150 మంది కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు ను నారాయణపురం గ్రామం నుండి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆటో ద్వారా ఖమ్మం పంపిస్తున్న సందర్భంగా వరద భాదితుల కు సహాయం చేస్తున్న నారాయణపురం గ్రామ ప్రజలను, కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ అభినందించినారు.ఈ తరుణంలో వారు మాట్లాడుతూ వరద భాదితులకు సహాయం చెయ్యటానికి సత్తుపల్లి నియోజకవర్గం నుండి ప్రజలు ముందుకు రావాలి అని పిలుపునిచ్చినరు. ఈ కార్యక్రమం లో నారాయణపురం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని జీవనాధారం పెంపొందించుకోవాలి.

- భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,**
నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు మరియు గిరిజన రైతులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ రకాలైన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది వారి కుటుంబాలను పోషించుకోవడమే కాక పది మందికి మార్గదర్శకులుగా నిలవాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

మంగళవారం ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని జీవనాధారం పెంపొందించు కోవడానికి చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటున్నా యూనిట్ సభ్యులను ఆయన కలిసి పరిశ్రమ స్థాపనకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా దుమ్ముగూడెం మండలంలోని సమ్మక్క సారక్క చిల్లి యూనిట్ నిర్మించుకుంటున్న స్థలాన్ని పరిశీలించారు. చిల్లి యూనిట్ ఏర్పాటుకు 40 లక్షల రూపాయలు యూనిట్ కాస్ట్ కాగా 24 లక్షల రూపాయలు సబ్సిడీ నాలుగు లక్షల రూపాయలు కంట్రీ భూషణ్ 11 లక్షల 79 వేలు బ్యాంకు రుణం మంజూరుతో ఈ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారని, అలాగే దుర్గ భవాని సెంట్రింగ్ యూనిట్ 25 లక్షలు కాస్ట్ కాగా 15 లక్షలు సబ్సిడీ, 2,50, వేలు కంట్రిబ్యూషన్, 7,50 వేలు బ్యాంకు రుణం మంజూరు అయిందని, లచ్చిగూడెం లోని శ్రీ సీతారామ కాంక్రీట్ మిషన్ యూనిట్ కాస్ట్ 12 లక్షలు, 7,20,000 కంట్రిబ్యూషన్, బ్యాంకు లోను 360000 మంజూర అయిందని, ఆర్లగూడెంలోని శ్రీరామ్ డైరీ యూనిట్ 10, 33000 కాస్ట్ కాగా 1, 3000 కంట్రిబ్యూషన్, 3 లక్షల పదివేలు బ్యాంకు లోను, 6,20,000 సబ్సిడీ మంజూర అయిందని, అలాగే లక్ష్మీ నగరంలోని చిల్లి యూనిట్ 40 లక్షలు కాస్ట్ కాగా 24 లక్షలు సబ్సిడీ 12 లక్షలు బ్యాంకు రుణము 4 లక్షలు కాంట్రిబ్యూషన్ తో నెలకొల్పుకున్నారని అన్నారు. ప్రస్తుతం ఈ యూనిట్ కొన్ని కారణాల వలన ఆగిపోవడం జరిగిందని, ఎంస్ ఏం ఇ పథకము ద్వారా రుణాలు మంజూరైన యూనిట్ దారులు పక్కా ప్రణాళికతో పరిశ్రమలు నడిపించి మార్కెట్ సౌకర్యం కల్పించుకొని మీ కుటుంబాలను పోషించుకోవడమే కాక పదిమంది కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని, పక్కనే చతిస్గడ్ రాష్ట్రం లోని గ్రామాలు అందుబాటులో ఉన్నందున మీరు తయారు చేస్తున్న వస్తువులను మార్కెటింగ్ చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించుకోని తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందాలని అన్నారు. ఆర్లగూడెంలోని డైరీ ఫార్మ్ పెట్టుకుంటున్న రైతుకు పశువుల ద్వారా వచ్చే మూత్రమును నిలువ చేసుకొని సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చు అని దాని ద్వారా పంటలు పండిస్తే ఎటువంటి రోగాలు దరిచేరవని అన్నారు. రైతు తన పొలంలో డ్రాగన్ కి సంబంధించిన పండ్లతోటను స్వయంగా మోటార్ సైకిల్ పై వెళ్లి పరిశీలించి డ్రాగన్ తోట తో పాటు సేజనలకు సంబంధించిన పండ్లతోటలు మునగ చెట్లు పెంపకం చేసుకొని జీవనోపాధి పొందాలని రైతుకు సూచించారు.
అనంతరం చిన్న నల్లబల్లిలోని అంగన్వాడి సెంటర్ మరియు ఆర్లగూడెంలోని జిపిఎస్ పాఠశాలను తనిఖీ చేసి చిన్నారులకు తప్పనిసరిగా న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, అలాగే జిపిఎస్ పాఠశాలలోని నాలుగో తరగతి పిల్లల చేత గుణకారాలు బాగాహారాలు బోర్డు పైన రాయించి సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏపీఎం హేమంత్ ని,జేడీఎం హరికృష్ణ, డి ఈ హరీష్, ఏఈ వెంకటేశ్వర్లు, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మరణించిన పోలీస్ జాగిలం షైనీ కి ఘనంగా అంతిమ వీడ్కోలు.

- జిల్లా పోలీస్ శాఖకు పోలీస్ జాగీలం షైనీ అందించిన సేవలు మరువలేనివి.
- అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,**
జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ జాగిలం అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది గత నెల రోజులుగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం తుది శ్వాస విడిచింది. ప్రేలుడు పదార్థాలను కనిపెట్టడంలో నైపుణ్యత కలిగిన షైనీ మరణించడం జిల్లాకు తీరని లోటని అడిషనల్ ఎస్పీ పంకజ్ పరితోష్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో జాగిలం షైని కి ఘనంగా అంతిమ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.2014 సంవత్సరంలో జన్మించిన పోలీస్ జాగిలం షైనీ 2016లో జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్లో విధులలో చేరి సుమారుగా పది సంవత్సరాల పాటు తన సేవలను అందించింది. 30 కి పైగా పేలుడు పదార్థాలను గుర్తించిన ఘటనలో పాల్గొని సమర్థవంతంగా విధులను నిర్వర్తించిందని తెలిపారు. జిల్లాలో వి ఐ పి ల పర్యటనల్లో విధులు నిర్వర్తించడం, ల్యాండ్ మైన్స్ ను గుర్తించడం వంటి సేవలను అందించిందని,ఎక్కువ శాతం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తన సేవలు అందించిందని తెలియజేసారు.అనంతరం షైనీ భౌతిక కాయానికి పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓఎస్డి కార్యాలయంలోని డాగ్ స్క్వాడ్ నుండి అంతిమయాత్రగా బయలుదేరి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు షైనీ కి అంత్యక్రియలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,1టౌన్ సీఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఆర్ఐ ఆపరేషన్స్ రవి మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పేరూరు గోదావరి నదిని పర్యవేక్షించిన జూనియర్ ఇంజనీర్ రామ్ కుమార్



**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**
మండల కేంద్రంలో పేరూరు గోదావరి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సి డబ్ల్యూ సి జూనియర్ ఇంజనీర్ రామ్ కుమార్ సిబ్బందితో మంగళవారం బోటు సాయంతో సందర్శించారు. 27,100 క్యూమిక్, 952294 క్యూసెక్కుల నీరు గోదావరిలో ప్రవహిస్తుందని మంగళవారం సాయంత్రం సుమారు 17.330 మీటర్లు ఉందని నెమ్మదిగా తగ్గ ముఖం పడుతుందని పేరూరు సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు. సి డబ్ల్యూ సి జూనియర్ ఇంజనీర్ రామ్ కుమార్, డ్రైవర్ పూర్ణచంద్రరావు స్టాఫ్ రఘునాథం,రామ్,రమేష్,పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్, గేమ్స్ అసోసియేషన్ కమిటీ ఎంపిక.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,**
కొత్తగూడెం ఏరియా జిఎం ఆదేశానుసారం ఈ సంవత్సరం 2024-25 నకు గాను కొత్తగూడెం ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ అసోసియేషన్ కో ఆర్డినేటర్, జనరల్ కెప్టెన్ మరియు వివిధ స్పోర్ట్స్ కెప్టెన్ ల నియామకాల కొరకై కమిటీ సమావేశం కొత్తగూడెం ఏరియా డీజీఎం(పర్సనల్) బి. శివ కేశవరావు సమక్షంలో నిర్ణయించారు. ఈ కమిటీ సమావేశంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా జే. రాంబాబు మరియు జనరల్ కెప్టెన్గా కే. నాగమోహన్ నియమించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జున రావు, కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ ఎం శ్రావణ్ కుమార్ డివై. పిఎం, ఏఐటీయూసీ జి. వీరాస్వామి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్. కే గౌస్, ఫిట్ సెక్రటరీ జిఎం ఆఫీస్ సిహెచ్ సాగర్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
చాకలి ఐలమ్మే తెలంగాణ తల్లి
చాకలి ఐలమ్మ రూపాన్నే తెలంగాణ తల్లీ విగ్రహా రూపంగా ప్రకటించాలి
'చాకలి ఐలమ్మ త్యాగం..ఐలమ్మ చరిత్ర వెలికితీత కోసం మాదిగ దండోరా – ఎమ్మార్పీయస్ నడిపిన పోరాటం చారిత్రాత్మకమైనది.'
ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు –
యం యస్ పీ జిల్లా అధ్యక్షులు
నల్ల చంద్ర స్వామి మాదిగ
ఆత్మకూర్ (యం) మండల కేంద్రం లో చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం పెద్దలు ,అఖిల పక్ష నాయకులు , ప్రజా సంఘాల నాయకులు , జర్నలిస్ట్ నాయకులు, ఉద్యోగులతో కలసి ఘనంగా నిర్వహించి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయ పక్షాన ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు – యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, పట్టణ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ లు భాగస్వామ్యం అయ్యి ఐలమ్మ గారి విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ప్రత్యేకంగా మీడియా తో మాట్లాడుతూ ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు – యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ
ఆధిపత్య పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని మోస్తూ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో దొరల గుండెల్లో సింహ స్వప్నమై నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ దొరలను గడీలనుంచి ఉరికించిన వీరవనిత, తెలంగాణ పౌరుషాన్ని, త్యాగాన్ని,పోరాటాన్ని, భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన పోరాట యోధురాలు, తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని కాపాడిన ఈస్వరాష్ట్ర ఆకాంక్షకు ఆయుషు పోసిన తెలంగాణతల్లి చాకలి ఐలమ్మ నే అని
అందుకే ఎమ్మార్పీయస్ సూత్రప్రాయంగా చాకలి ఐలమ్మ త్యాగాన్ని,పోరాటాన్ని గుర్తిస్తూ ఈ తరానికి తన చరిత్రను చాటిచెప్పేందుకు మొట్టమొదటి సారిగా ఐలమ్మ గారి రూపమే సరిగ్గా లేని తరుణంలో చరిత్ర విస్మరణకు గురై ఆమె భౌతికరూపం కనుమరుగైన స్థితిలో ఏరూపంలో ఉన్నదో ఎవ్వరికీ కూడా తెల్వని సమయంలో "ఐలమ్మ పోరాట రూపాన్ని" సమాజానికి పరిచయం చేసింది దండోర ఉద్యమమే అని అన్నారు.
తెలంగాణ ఉద్యమానికి ఆతల్లి స్ఫూర్తివంతమైన పాత్రను తెలియపరిచేలా 2003లొనే 'తల్లి తెలంగాణ' పుస్తకాన్ని రాసి చాకలి ఐలమ్మే మాకు తెలంగాణ తల్లి అని సగర్వంగా చాటిన చరిత్ర మందకృష్ణ మాదిగదే అని . మన మహానీయురాలి పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించింది, సిద్ధాంతాపరంగా తల్లి రూపాన్ని పీడితవర్గాల ఆత్మగౌరవ చైతన్య పోరాట ప్రతీకగా భావిస్తూ దండోరోద్యమ ఫ్లెక్సీలో ఐలమ్మ గారి చిత్రపటాన్ని పెట్టుకొని స్ఫూర్తిని ఇచ్చిన సంఘం దండోరే అని అన్నారు.
అన్నిరంగాల్లో వెనుకబడిన తెలంగాణకు, మట్టి,వెట్టి బ్రతుకులు బ్రతికిన తెలంగాణకు, పోరాటం, తిరుగుబాటు, చైతన్యం కల్గిన తెలంగాణకు ప్రతిరూపంగా పట్టు చీరలు,బంగారు నగలు, కిరీటాలు పెట్టుకున్న రూపంలో ఉన్న విగ్రహాన్ని తెలంగాణ తల్లిగా చిత్రీకరించి బొమ్మలు పెట్టి కొలుస్తుంటే పట్టుచీరలు, బంగారు నగలు, కీరిటాలు పెట్టుకున్న దొరసాని కాదు తెలంగాణ తల్లి..దొరలను గడిలా నుంచి ఉరికించిన వీరనారి చాకలి ఐలమ్మే "తెలంగాణ తల్లి" అని సంచలనాత్మక ప్రకటనతో తల్లి త్యాగాన్ని ఆచరణాత్మకంగా అమలు పరిచిన ఘనత, రజకులను,అన్నివర్గాలను చైతన్యం చేస్తూ ఆమె జయంతి,వర్ధంతిలను నిర్వహించే స్పృహను కల్గచేసింది పలు డిమాండ్లను పెట్టి ఆమె జీవిత చరిత్రను అందరికి తెలిసేలా చేసింది ఎమ్మార్పియస్ పోరాటమే అని
అందుకు చాకలి ఐలమ్మ ని ప్రస్తుత ప్రభుత్వం "తెలంగాణ తల్లిగా" ప్రకటించి గౌరవించాలని,చాకలి ఐలమ్మ రూపాన్నే తెలంగాణ తల్లీ రూపంగా ప్రజల ముందుకు అధికారికంగా తీసుకురావాలని అన్నారు.
చాకలి ఐలమ్మ జయంతి,వర్ధంతిలను అధికారికంగా అన్నీ గ్రామాల్లో నిర్వహిస్తూ ఆమె పోరాట చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేసెలా ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని, ట్యాంక్ బండ్ పై ఐలమ్మ గారి విగ్రహాన్ని నెలకొల్పుతూ ఆమె చరితను తెలంగాణ పోరాట చరిత్రగా లిఖిస్తూ కీర్తించాలని అదే అసలైన నివాళి అని గుర్తుచేస్తున్నామని అన్నారు.
వీరనారి చాకలి ఐలమ్మ గారి ఆశయాలను కొనసాగిస్తాం అని ఆధిపత్యం,అణిచివేతలతో దొరల చేతుల్లో బందీగా మారిన తెలంగాణను విముక్తి చేసేందుకు దొరల గుండెల్లో సింహ స్వప్నమై నిలిచి తన ధైర్య సహసాలతో పోరాట పటిమతో దొరలను గడిల నుంచి ఉరికించిన చాకలి ఐలమ్మ గారిని స్ఫూర్తిగా తీసుకుంటాం.. అందుకు అణగారిన కులాలు ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిస్తూ తెలంగాణలోని అన్నివర్గాలకు మేలు చేసే రాజ్యాన్ని ఆకాంక్షిస్తూ ఐలమ్మ త్యాగాన్ని స్మరిస్తూ..పోరాటాన్ని గుర్తుచేస్తూ సామాజిక ఉద్యమ జోహార్లు ప్రకటిస్తున్నాం..!! అని అన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు...





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 10 :**వీరనారి చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా కొలనుపాక గ్రామంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి వారికి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ సాయిధ పోరాట యోధురాలు ఐలమ్మ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారుఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు దూడ రమేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్,ఆలేరు మార్కెట్ డైరెక్టర్ మోత మైసయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు విజేందర్ రెడ్డి,నాయకులు గాదె సోమిరెడ్డి,మాజీ సర్పంచులు మామిడాల సోమయ్య,మోత్కూర్ ఐలయ్య,గంగుల శ్రీను,రజక సంఘం అధ్యక్షులు బాల మల్లేశం,మాజీ ఎంపీటీసీ నేమిలే రాజయ్య,బాధిని కాళిదాసు,నల్లగొని శ్రీను,డాక్టర్ రమేష్ కుమార్ అన్ని పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత



**సీకే న్యూస్ వేములపల్లి సెప్టెంబర్10:**అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను వేములపల్లి పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రావులపెంట గ్రామ శివారు లోని మూసి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ల యజమానులు ఇంద్రవల్లి సుదర్శన్ పిట్టల ప్రవీణ్ పై అదేవిధంగా రెండు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలియజేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు .

# చత్తీస్గడ్ కు వెళ్లే జాతీయ రహదారి మూసివేత

- ఎడతెరిపి లేకుండా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలి
- ఏమైనా సంఘటనలు జరిగితే రక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా వెంటనే స్థానిక పోలీసులకు గాని 100 నెంబర్ గానిసమాచారం ఇవ్వండి.
- అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు.
- ప్రజలు అధికారులకు సహకరించాలి.
- ఏటూరు నాగారం ఏ ఎస్ పి . శివం ఉపాధ్యాయ ఐపిఎస్



**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్:** గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పేరూరు సమీపంలో గల టేకులగూడెం వద్ద జాతీయ రహదారి 163 మీదుగా రేగు మాకు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని,

ప్రత్యామ్నాయంగా భూపాలపల్లి మీదుగా వెళ్లగలరని. ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ గారు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఏటూరు నాగారం. ఓడగూడెం. ఎస్సీ కాలనీ. రామన్నగూడెం. రాంనగర్. లంబాడి తండా. ఎక్కెల భూటారం. చల్పాక. ఎలిసేటిపల్లి. మంగపేట .వాజేడు. వెంకటాపురం. కన్నాయి గూడెం. ముప్పు ప్రాంతాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ ముప్పు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు

ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తునందున ప్రయాణాలు చేయవద్దని, వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీవర్షాలు కురువనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ప్రజలు స్వచ్ఛందంగా

ఖాళీ చేయాలని, సూచించారు

ఎడతెరిపి లేని వర్షాల వల్ల అన్ని చెరువులు, వాగులు ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, వాగులు చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు.

కురుస్తున్న వర్షాలకు చిన్నా, పెద్ద చెరువులు, వాగులు నిండుకుని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు, సెల్ఫీలు, ఫోటోల కోసం ప్రజలు వస్తుంటారని, నీటి ప్రవాహం వల్ల ప్రమాదం పొంచి ఉందని, పడిపోయే అవకాశాలున్నాయని ఎవరూ వెళ్ళొద్దని అన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు.

పశువులను మేతకు బయటికి వదలొద్దని ఆయన తెలిపారు.

విపత్కర పరిస్థితిల్లో ప్రజలు పోలీస్ యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని ఏ ఎస్పీ శివ ఉపాధ్యాయ సూచించారు.

భారీ వరదలు నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధం ఉండాలి అన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో ఏటూరు నాగారం సబ్ డివిజన్ పరిధిలో

నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి, చెరువు కట్టలు మొదలవు వాటిని పోలీసు అధికారులు పరిశీలించడం జరుగుతుందని అన్నారు

గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేస్తూ. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు. చేపడుతూ ముంపు ప్రాంతాల ప్రజలను ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించే%శీ%దుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది.

గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలింపు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తమ సేవలు అందించడం జరుగుతుందన్నారు

అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై

శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆయా మండలాల్లోని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# బోయిన్ పల్లి మార్కెట్ తుమ్మల యువసేన ఆధ్వర్యంలో కూరగాయల పంపిణీ



**ఖమ్మం సీ కే న్యూస్ :** మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో యువ నాయకుడు తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో జరుగుతున్న వరద ముంపు బాధితుల సహాయార్థంలో భాగంగా ఓయూ జేఏసీ నాయకులు, తుమ్మల అభిమాని, ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్ స్టేట్ సెక్రటరీ బాదావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ తుమ్మల యువసేన సభ్యులు దాదాపు మూడు టన్నుల కూరగాయలను యువ నాయకుడు తుమ్మల యుగంధర్ కి అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ముంపు ప్రజల సహాయంలో ప్రతి ఒక్కరూ భాగం అవ్వాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ నుండి ఖమ్మం వచ్చి కూరగాయల రూపంలో సహాయం చేసిన లక్ష్మణ్ నాయక్ కి మరియు వారి మిత్రులను అభినందించారు. లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ భారి వరదల వల్ల ముంపునకు గురైన మున్నేరు పరివాహక ప్రాంతవాసులకు రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు వారి తనయుడు యువనేత డాక్టర్ తుమ్మల యుగంధర్ కంటిమీద కునుకు లేకుండా, అవిశ్రాంతంగా కష్టపడి ముంపు ప్రజలకు చేస్తున్న సేవలకు తోడుగా ఈ కూరగాయల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఖమ్మం ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తుమ్మల కి ప్రతి ఒక్కరు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మార్కెట్ తుమ్మల అభిమానులు తుమ్మల యువసేన సభ్యులు

బి కృష్ణారెడ్డి, మేకల నరేష్, ముంజ శ్రీనివాస్, పి అంజి, శివ, వినోద్, బి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి స్వామివారికి వైభవంగా నిత్య కళ్యాణం



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కె న్యూస్ (మధు) సెప్టెంబర్ 10 :** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం నిత్య కళ్యాణ మహోత్స వం ఘనంగా నిర్వంహించారు. ఉత్సవ మండపంలో సుదర్శన నర సింహ హోమం అనంతరం వేద మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాల మధ్య ఆగమశాస్త్ర రీతిలో లక్ష్మీ నృసింహుని నిత్య కల్యా ణం జరిపారు. మొదటగా విశ్వక్సేన ఆరాధన. రక్షాబంధనం.మాంగళ్య ధారణ. తలంబ్రాలు నేత్ర పర్వంగా నిర్యహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు.

# 65 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటల్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల చెక్కులతో పాటు వైరా నియోజకవర్గంలోని సింగరేణి , మధిర నియోజకవర్గంలోని చింతకాని, ముదిగొండ మండలాలకు సంబంధించిన మొత్తం 65 మంది చెక్కులను లబ్దిదారులకు క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ స%శీ%దర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ జాప్యం లేకుండా.. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా నాయకులు చావా శివరామ కృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మద్ది కిషోర్ రెడ్డి, మందపల్లి నాగమణి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంపటి రవి, శేఖర్ రెడ్డి, నాగేశ్వరరావు, డీవీఆర్ బాబు, ఉమ్మినేని కృష్ణ, ఇమ్మడి తిరుపతి రావు, కోట వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాపకొల్లు గ్రామంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి ఘన నివాళి అర్పించిన

- వైరా ఎమ్మెల్యేమాలోత్ రాందాస్ నాయక్
- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాధావత్ హోథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామమునందు తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి,వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. వీరిది వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. 1940–44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ.అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ.

ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని ప్రజల విరాళాలతో నిర్మాణం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు నున్న రంగారావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, నర్వనేని పుల్లారావు, ధారావత్ రాంబాబు,పోతురాజు నాగరాజు , లకావత్ లచ్చు నాయక్, పాపకొల్లు మాజీ ఎంపీటీసీ స్వాతి, బాబు, మాచినేని సత్యం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్,మిరియాల కిరణ్ కుమార్, రాంజీ, తోట శ్రీను,రాందాస్ నాయక్, పనితి వెంకటేశ్వర్లు, మాదుగుల నాగరాజు, రామ్ శెట్టి నాగేశ్వరరావు, కొల్లిపాక వెంకటేశ్వర్లు మండలనాయకులు రోకటి సురేష్ రామ్ శెట్టి రాంబాబు కంచర్ల హరీష్, కళ్యాణపు నరేష్, చిట్టిబాబు, జవ్వాది నాగేశ్వరరావు, ధర్మరాజుల వెంకటనారాయణ, కొదమూరు కోటేశ్వరరావు, తాళ్లూరు అచ్చు, నిమ్మటూరి వీరయ్య, స్వామి, మద్దిశెట్టి వంశీ, భూక్య అనిల్, రఘు, ధరావత్ నాగేశ్వరావు, పూర్ణకంటి నాగేశ్వరావు, పురేటి తిరుపతిరావు, ఆరిగెల నరసింహారావు, రామ్మెట్టి నరేంద్ర, నాగరాజు, నారాయణ, గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయి....

**16వ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝూ**

**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 10:** గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయని 16వ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝూ అన్నారు.మంగళవారం నాడు భువనగిరి మండలం అనంతారం గ్రామాన్ని 16వ ఆర్థిక సంఘం సభ్యులు అజయ్ నారాయణ ఝూ, మనోజ్ పాండా, జాయింట్ సెక్రెటరీ కే.కే. మీశ్రా, జాయింట్ డైరెక్టర్ దావిందర్ చోడా, డిప్యూటీ డైరెక్టర్ అభిషేక్ నందన్, అసిస్టెంట్ డైరెక్టర్ భద్ భేష్ హాజారిక సందర్శించారు.గ్రామంలో ముందుగా పల్లె దావఖానా సందర్శించి గ్రామీణులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం–పచ్చదనం,పారిశుధ్యం కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ వారు తిలకించారు.జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో నిర్మించిన అదనపు తరగతులను పరిశీలించారు. పాఠశాల చిన్నారులతో ముచ్చటించారు.పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా సభ్యులు అజయ్ నారాయణ ఝూ మాట్లాడుతూ...ఇక్కడి గ్రామ పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల అధ్యయనానికి ఇతర రాష్ట్రాల నుండి రావడం జరుగుతున్నదని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు మోడల్ గా నిలిచిందని అన్నారు.15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామపంచాయతీలో పనులు బాగా జరుగుతున్నాయని, రాబోయే 16వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా కూడా ఇంకా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఆరోగ్యం,విద్యా రంగాలలో సేవలు ఇంకా పెరగాల్సి ఉందని,అంగన్వాడీలలో మహిళల అభ్యున్నతి కోసం ఇంకా ఎక్కువ పనులు చేపట్టాల్సి ఉందని అన్నారు.గ్రామపంచాయతీలు స్వతంత్రంగా తమ నిర్ణయాలను తామే తీసుకునే స్థితికి రావాలని అన్నారు. తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్, బీహార్, కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాలలో స్వయం సహాయక మహిళా సంఘాలు బాగా పనిచేస్తున్నాయని, సూక్ష్మస్థాయి పరిశ్రమల ద్వారా మహిళాభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నాయని అన్నారు.




**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ...**

ఈ జిల్లా చారిత్రక, సాంస్కృతిక సంపద కలిగిన జిల్లా అని, పోచంపల్లి చేనేత రంగం ప్రపంచం లోనే ప్రసిద్ధి గాంచిందని, యాదగిరిగుట్ట, కొలనుపాక దేవాలయాలు ఆధ్యాత్మికతతో ప్రఖ్యాతి గాంచాయని అన్నారు.15వ ఆర్థిక సంఘం ద్వారా స్థానిక సంస్థలు,గ్రామ పంచాయతీలకు నేరుగా గ్రాంట్లు వస్తాయని, పారిశుద్యం,త్రాగునీటికి వినియోగించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా పరిషత్తు గ్రాంట్లతో త్రాగునీటి వనరుల కోసం వినియోగించడం జరుగుతుందని,మండల పరిషత్ గ్రాంట్ల ద్వారా హెల్త్, డ్రైనేజీల వ్యవస్థ, పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి వినియోగించడం జరుగుతుందని,గ్రామపంచాయతీ నిధుల ద్వారా పారిశుధ్యం పనులు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు.ప్రైమరీ హెల్త్ సెంటర్లను అప్ గ్రేడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ ఏర్పాటుతో పక్కాగా పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా వ్యవస్థలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం జరుగుతున్నట్లు,పచ్చదనంపై ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సభలో సమాఖ్య మహిళలు ప్రభుత్వం అందిస్తున్న లబ్ధి ద్వారా తాము చేపట్టిన పనులను వివరించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు,రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆర్.వి.కర్ణన్,రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే. గంగాధర్,జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారినాగిరెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ యశోద జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శామ్యూల్, జిల్లా విద్యాశాఖ అధికారి నరసింహ, పైసల్ డిఆర్డిఓ సురేష్, అనంతారం మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.